## విజయవాడ.. తిరుపతి..బెంగళూరు మధ్య వందేభారత్



కుప్పం, మే 13 ప్రభాతవార్త
విజయవాడ నగరం నుంచి తిరుపతి మీదుగా కర్ణాటక రాజధాని బెంగళూరు వరకు వందేభారత్ రైలు కొత్తగా రానుంది. ఈ మార్గంలో నూతన రైలు త్వరలోనే పట్టాలెక్కనున్నట్లు సమాచారం. ఈ వందేభారత్ రైలు ప్రారంభం అయితే చిత్తూరు జిల్లా ప్రజలకు విజయవాడ వెళ్లాలంటే ఎంతో సౌలభ్యంగా మారనుంది. వారంలో మంగళవారం మినహా మిగతా ఆరు రోజులు ఈ ట్రైన్ నడుస్తుందని సమాచారం. విజయవాడ నుంచి బయలుదేరే ఈ రైలు తెనాలి, ఒంగోలు, నెల్లూరు, తిరుపతి, చిత్తూరు, కాట్పాడి, కృష్ణరాజపురం, ఎస్ఎంవిటి బెంగళూరు స్టేషన్ వరకు ప్రయాణిస్తుంది. తిరుగు ప్రయాణంలో సైతం ఇదే మార్గంలో వెళ్తుంది. ఈ వందేభారత్ రైలు అందుబాటులో వస్తే అటు విజయవాడ, తిరుపతి, ఇటు బెంగళూరు వెళ్లే ప్రయాణీలకు ఎంతో వెసులుబాటు కలుగుతుంది.


# తిరుపతి - చిత్తూరు

30 ఏళ్ల ప్రస్థానం వార్త వార్షికోత్సవం 1996 - 2026

తెలుగు జాతీయ దినపత్రిక
వార్త




# అట్టహాసంగా గంగమ్మ నిమజ్జనం

**పొన్నియమ్మన్ గుడి నుండి ఊరేగింపుగా వెళ్లి గంగమ్మకు సారె సమర్పించిన మాజీ ఎమ్మెల్యే సికె బాబు**

**ఓం శక్తి భక్తుల విన్యాసాలతో హోరెత్తిన చిత్తూరు - ముగిసిన చిత్తూరు గంగజాతర**





సారె తీసుకెళ్తున్న మాజీ ఎమ్మెల్యే సికె బాబు కుటుంబసభ్యులు, ఓంశక్తి భక్తులను విన్యాసాలకు సిద్ధం చేస్తున్న నిర్వాహకులు.

చిత్తూరు, మే 13 ప్రభాతవార్త: చిత్తూరు నగరంలో రెండు రోజులుగా జరుగుతున్న నడివీధి గంగ జాతర బుధవారం రాత్రి గంగమ్మ నిమజ్జనంతో ముగిసింది. బజారు వీధి నుండి గంగమ్మను భారీ ఊరేగింపుతో ఓ వైపు ఓం శక్తి భక్తుల విన్యాసాలు, మరో వైపు అర్కెస్ట్రా అలరింపుతో కట్టమంచి చెరువులో నిమజ్జనం చేశారు. మరోవైపు నగర పరిధిలో పలు ప్రాంతాల్లో వెలసిన గంగమ్మలను నిర్వాహకులు ఊరేగింపుతో కట్టమంచి చెరువు వద్దకు తీసుకువచ్చి నిమజ్జనం చేయడంతో చిత్తూరు గంగజాతర ముగిసింది. గంగజాతర వంశ పారంపర్య ధర్మకర్త, మాజీ ఎమ్మెల్యే సికె బాబు బుధవారం సాయంత్రం చిత్తూరు పొన్నియమ్మ గుడి నుండి ఊరేగింపుగా వెళ్ళి బజారు వీధిలోని నడివీధి గంగమ్మకు సారె సమర్పించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే సికె బాబు గంగమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. గంగమ్మకు సారె సమర్పించడానికి మాజీ ఎమ్మెల్యే సికె బాబు, ఆయన సతీమణి సికె లావణ్యబాబు, కుమారుడు సాయి కృష్ణారెడ్డి, కోడలు ఆర్కె గౌతమిలు పొన్నియమ్మన్ గుడి వీధి నుండి ఊరేగింపుగా బయలు దేరడంతో పెద్దఎత్తున ఆయన అనుచరులు, భక్తులు రావడంతో పొన్నియమ్మగుడి వీధి క్రిక్కిరిసింది. మరోవైపు గంగమ్మ నిమజ్జనానికి ముందు ఓం శక్తి భక్తుల విన్యాసాల ప్రదర్శన వుండటంతో ఈ విన్యాసాలు వీక్షించడానికి చిత్తూరు పరిసర ప్రాంతాల నుండి పెద్ద ఎత్తున భక్తులు నగరంలోకి చొచ్చుకుని వచ్చారు. ఓం శక్తి భక్తులు శరీరంలో కొక్కిలు గ్రుచ్చుకుని భారీ వాహనాలు లాగడం, నాలుకపై శూలాలు గ్రుచ్చుకోవడం తదితర విన్యాసాలు చేస్తుండటంతో ముందుగా రోడ్లను నీటితో శుద్ధి చేశారు. అనంతరం ఓం శక్తి భక్తుల విన్యాసాలు చిత్తూరు నగరంలో ప్రారంభం అయ్యాయి. నగరంలో సాయంత్రం 5 గంటలకు బజారు వీధిలోని నడివీధి గంగమ్మ నిమజ్జనంకు తరలింది. అక్కడి నుండి బయలుదేరిన గంగమ్మ భక్తులకు దర్శనమిస్తూ కట్టమంచి చెరువు వద్దకు వెళ్ళసాగింది. ఈ క్రమంలో రాత్రి 7.30 గంటలకు హైరోడ్డులోని రమేష్ చందనా షాపింగ్ మాల్ వద్ద ఓం శక్తి భక్తులు భారీ గజమాలను గాలిలో ఊగుతూ గంగమ్మకు సమర్పించడం హైలెట్గా మారింది. ఇక్కడి నుండి గంగమ్మ కట్టమంచి చెరువులో నిమజ్జనంకు బయలుదేరింది. కట్టమంచి చెరువులో అప్పటికే నిమజ్జనం చేయడానికి సిద్ధంగా వున్న నిర్వాహకులు గంగమ్మ వెళ్ళిన అనంతరం పూజలు నిర్వహించి గంగమ్మను నిమజ్జనం చేశారు.

**పోలీసుల భారీ బందోబస్తు**

చిత్తూరు గంగజాతర సందర్భంగా పోలీసులు భారీ బందోబస్తును ఏర్పాటు చేశారు. పెద్ద సంఖ్యలో భక్తులు తరలిరావడంతో ఈ భక్తులను దర్శనానికి క్యూ లైన్లలో పంపడానికి పోలీసులతో పాటు జాతర నిర్వాహకులు శ్రమించారు. అలాగే బుధవారం ఓం శక్తి భక్తుల విన్యాసాలు వుండటంతో




# ప్రశాంతంగా విశ్వరూపం చెంప తొలగింపు

తిరుపతి,మే 13ప్రభాతవార్త:
తిరుపతి గ్రామదేవతగా పూజలందుకుంటున్న తాతయ్యగుంట గంగమ్మ జాతర చివరగా అమ్మవారి విశ్వరూపం చెంత తొలగింపు బుధవారం వేకువజామున జరగాలి. పేరంటాలు అందుకు అనుగుణంగా ఆలయానికి చేరుకుని విశ్వరూపానికి పూజలు చేసి అందరికీ మంచి జరగాలని విశ్వరూపంప్రతిమ చెంపను తోలగిస్తారు.అయితే ఈ ఏడాది బుధవారం ఉదయం 6.30గంటలకు జరిగింది. ఆలస్యమైనా పటిష్ట పోలీస్ భద్రత నడుమ అమ్మవారి విశ్వరూపం చెంప తొలగింపుతో జాతర ముగిసింది. తిరుపతి జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్ పర్యవేక్షణలో తిరుపతి జిల్లా ఎస్పీ లంకెల సుబ్బరాయుడు ,గంగమ్మ ఆలయ ఛైర్మన్ మహేశ్యాదవ్, ఆలయ ఈఓ జయకుమార్ , కమిటీ సభ్యులు స్వయంగా ఏర్పాట్లపై పర్యవేక్షించారు. బుధవారం తెల్లవారుజామున గంగమ్మప్రతిమ చెంప పేరంటాలు తొలగించడంతో జాతర ముగిసింది. భక్తులకు సకల సౌకర్యాలు కల్పించారు.

# భక్తులు రెండు, మూడు రోజులు బస చేసేలా ప్రణాళికలు

**-రాష్టమంత్రి కందుల దుర్గేష్**



తిరుమల,మే 9ప్రభాతవార్తప్రతినిధి:
భక్తులకు కేవలం దర్శనమే కాకుండా, ఆధ్యాత్మిక అనుభూతిని పెంపొందించేలా ఎకో అడ్వెంచర్ టూరిజం అభివృద్ధికి శ్రీకారం చుడుతున్నామని రాష్ట్ర పర్యాటకశాఖ మంత్రి కందుల దుర్గేష్ తెలిపారు. తిరుపతిని ప్రపంచస్థాయి ఆధ్యాత్మిక,పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. బుదవారం ఉదయం తిరుమల ఆలయం ముందు పర్యాటక అభివృద్ధిపై మీడియాప్రతినిధులకు వివరించారు.స్వామివారి దర్శనానికి వచ్చే భక్తుల సౌకర్యార్థం, తిరుపతిలో అధునాతన వసతులు, స్టార్ హోటళ్ల నిర్మాణానికి ప్రైవేట్ భాగస్వామ్యంతో ప్రణాళికలు సిద్ధం చేశామని పేర్కొన్నారు. ఇప్పటికే తిరుపతిలో సుమారు ఆరు స్టార్ హోటళ్ల నిర్మాణానికి పీపీపీ విధానంలో ప్రతిపాదనలు వచ్చాయని వెల్లడించారు.తిరుపతికి వచ్చే భక్తులు కేవలం ఒక రోజుకే పరిమితం కాకుండా,రెండుమూడు రోజుల పాటు ఇక్కడే బస చేసేలా ప్రణాళికలు రూపొందిస్తున్నామన్నారు. బుధవారం ఉదయం మంత్రి దుర్గేష్ నిడదవోలు నియోజకవర్గ నేతలతో కలిసి తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. ఆలయ అధికారులు స్వాగతం పలికారు. దర్శనానంతరం స్వామివారి తీర్థప్రసాదాలను అందజేశారు.

## కుప్పంలో ఉద్యాన.. విదేశీ పంటలసాగు పెంచాలి

**- జిల్లా కలెక్టర్ సుమిత్కుమార్**

**- పాల ఉత్పత్తి 10లక్షల లీటర్లకు చేరాలి**

**ప్రత్యామ్నాయ పంటలపై రైతులకు అవగాహన కల్పించాలి !!**




కుప్పం, మే 13 ప్రభాతవార్త
కుప్పం నియోజకవర్గంలో ఉద్యానవన పంటల సాగుతో పాటు విదేశీ పంటలసాగు సైతం పెంచేలా అధికారులు చొరవ చూపాలని జిల్లా కలెక్టర్ సుమిత్కుమార్ ఆదేశించారు. బుధవారం కడ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ వ్యవసాయం, ఉద్యానవన, పట్టు, పశుసంవర్ధక శాఖల సమీక్షా సమావేశం నిర్వహించారు. సమావేశంకు కడ ప్రాజెక్ట్ డైరెక్టర్ వికాస్ మర్మత్, పికెఎం ఉడా ఛైర్మన్ డాక్టర్ బిఆర్ సురేష్బాబు హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఉద్యానవన రంగంలో మామిడి, టమోటా, అరటి వంటి సంప్రదాయ పంటలతో పాటు విదేశీ పంటలైన డ్రాగన్ ఫ్రూట్, బ్లూబెర్రీ వంటి సాగుకు రైతులను ప్రోత్సహిం చాలన్నారు. అలాగే 2028నాటికి కుప్పంలో రోజుకు 10లక్షల లీటర్ల పాల ఉత్పత్తి అయ్యేలా పశుసంవర్ధక శాఖ చొరవ చూపాలన్నారు. కుప్పంలో డెయిరీ పరిశ్రమలు సైతం ఏర్పాటవుతున్నాయన్నారు. అలాగే ప్రకృతి వ్యవసాయం విస్తీర్ణం సైతం పెంచాలన్నారు. వ్యవసాయ రంగంలో వరిసాగు విస్తీర్ణం తగ్గించి చిరుధాన్యాలు, పప్పుధాన్యాలు, వేరుసెనగ సాగు పెంచాలన్నారు. అలాగే పట్టుపరిశ్రమ అభివృద్ధికి ఆటోమేటిక్ రీలింగ్ యూనిట్లు, పట్టుగూళ్ల పెంపకం షెడ్ల సంఖ్య పెంపు, మహిళా సంఘాల ద్వారా పట్టు ఉత్పత్తిని ప్రోత్సహించేలా చర్యలు చేపట్టాలన్నారు. 2027నాటికి కుప్పం సిల్క్ హబ్గా మారే లక్ష్యంతో సంబంధిత అధికారులు కృషి చేయాలన్నారు. వ్యవసాయ రంగంలో పశుగ్రాసం అభివృద్ధికి చర్యలు చేపట్టాలన్నారు. కమ్యూనిటీ ఫాడర్ డెవలప్మెంట్ ద్వారా పశుగ్రాసం సరఫరా పెంచాలన్నారు. కుప్పం నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో పెరటికోళ్ల పెంపకం దారులను గుర్తించి వారి ఆర్థిక అభివృద్ధికి ప్రణాళికలు రూపొందించాలని ఆదేశించారు. రైతులు సంఘాలు బ్యాంకులతో సమన్వయం చేసుకుని ఆదర్శ రైతులను గుర్తించి వారికి ప్రత్యేక ప్రోత్సహకాలు అందించేందుకు ప్లాన్ రూపొందించాలని సూచించారు. వ్యవసాయ అనుబంధ విభాగాల అధిపతులు, మండల అధికారులు పాల్గొన్నారు.

# జిఎస్ఎల్వి ఎఫ్ 17 ప్రయోగ సన్నాహాలు

**- శ్రీహరికోట నుంచి మే 21న ప్రయోగం**




సూళ్లూరుపేట, మే 13, ప్రభాతవార్త
భారత అంతరిక్ష పరిశోధన కేంద్రం ఇస్రో రెండు వరుస ప్రయోగ వైఫల్యాల అనంతరం మరో ప్రతిష్టాకరమైన జిఎస్ఎల్వి ఎఫ్ 17 ప్రయోగానికి సన్నాహాలు చేస్తుంది. అన్ని సవ్యంగా జరిగితే మే 21వ తేదీన ఈ రాకెట్ ప్రయోగం జరగనున్నది ఇస్రో శాస్త్రవేత్తలు జారీ చేసిన తాజా నోటిఫికేషన్ ప్రకారం మే 21 నుంచి జూన్ 10వ తేదీలోగా ఈ ప్రయోగం చేపట్టే అవకాశాలు ఉన్నాయి. ఈ ప్రయోగం మార్చిలోనే జరగవలసి ఉండగా రాకెట్ మూడవ దశలో (క్రయోజనిక్ స్టేజ్) ఉపగ్రహాన్ని అమర్చే రింగులో చిన్న సాంకేతిక లోపం కలతడంతో ప్రయోగం వాయిదా పడింది.ప్రస్తుతం ఇందుకు సంబంధించి మొదటి వెహికల్ అసెంబ్లీ భవనంలో రాకెట్ అనుసంధాన పనులు త్వరితన జరుగుతున్నాయి. జిఎస్ఎల్వి ఎఫ్ 17 ద్వారా ఈఓఎస్ 05 ఉపగ్రహం ప్రయోగం, జిఎస్ఎల్వి ఎఫ్ 16 రాకెట్ ద్వారా అత్యంత శక్తివంతమైన భూ పరిశీలన ఉపగ్రహం ఈఓఎస్ 05 అంతరిక్షంలోకి ఇస్రో శాస్త్రవేత్తలు పంపనన్నారు. 1117 కిలోల బరువు గల ఈ ఉపగ్రహం దేశ భద్రతతో పాటు, వ్యవసాయం, సముద్ర తీరాలు, భూగర్భ మార్పుల అధ్యయనంలో కీలక పాత్ర పోషించనున్నది. ఇటీవల జరిగిన ప్రయోగాల వైఫల్యాలతో ఇస్రో శాస్త్రవేత్తలు నిశితంగా పరిశీలిస్తూ జాగ్రత్తలు తీసుకున్నారు. భూ పరిశీలన రంగంలో సెకండ్ జనరేషన్ ఉపగ్రహంగా గుర్తింపు పొందిన ఈవోఎస్ 05 మల్టీ స్పెక్ట్రల్, హైపర్ స్పెక్ట్ర్యాండ్లను కలిగి ఉంది. వీటి సహాయంతో దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి అత్యంత స్పష్టతతో ఛాయాచిత్రాలను స్పేషియల్ రిజల్యూషన్తో అందించే సామర్థం ఈ ఉపగ్రహం కలిగి ఉంది.ప్రకృతి వైపరీత్యాలను అంచనా వేసి వాటి సమగ్ర సమాచారాన్ని అందజేయడంలో ప్రముఖ పాత్ర పోషిస్తుంది. దేశ భద్రత విషయంలో సరిహద్దు ప్రాంతాల్లో ఈ ఉపగ్రహం గూఢచారి పాత్రను సమర్థవంతంగా పోషించే విధంగా శాస్త్రవేత్తలు రూపకల్పన చేశారు. దేశ భద్రత వ్యవస్థలో ఈ ఉపగ్రహం అందించే కీలక సమాచారంతో భద్రతా వ్యవస్థ మరింత బలోపేతం అయ్యే అవకాశాలు ఉన్నాయి. శాస్త్రవేత్తలుసవాగా తీసుకుని అహర్నిశలు శ్రమిస్తూ ఉండడంతో ఈ ప్రయోగం తప్పకుండా విజయవంతం అయ్యే అవకాశాలు ఉన్నాయని సమాచారం. భారత అంతరిక్ష రంగంలో ఈ ప్రయోగ విజయం మరో మైలురాయి కానున్నది.

## విద్యుత్ షార్ట్ సర్క్యూట్తో ఇల్లు దగ్ధం



నాగలాపురం, మే 13 ప్రభాతవార్త:
నాగలాపురం పడమర హరిజనవాడలోని జయరామన్, శ్రీవల్లికి చెందిన ఇంట్లో మధ్యాహ్నం సుమారు 2 గంటల సమయంలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వలన ఇంటిలోని వస్తువులు పూర్తిగా దగ్ధమైంది. అదృష్టవశాత్తు ఎవరికి ఏ అపాయం జరగలేదని బాధితులు తెలిపారు. మధ్యాహ్నం ఇంటిలో పొగలు రావడం గమనించిన స్థానికులు వెంటనే ట్రాన్స్ఫార్మర్ని ఆఫ్ చేసి మంటలను అదుపు చేశారు. అప్పటికే పూర్తిగా ఇల్లు దగ్ధమైంది. ఇంట్లోని నిత్యావసర వస్తువులు, నగదు, బీరువా, వంట సామగ్రి, బట్టలు, పత్రాలు తదితర సామగ్రి మంటలో బూడి దయ్యాయి. ఈ కుటుంబాన్ని ప్రభుత్వం అదుకుని ఆర్థిక సహాయం చేయాలని స్థానికులు కోరుతున్నారు.

## తిరుపతిలో పర్యాటక రంగానికి భారీ ప్రోత్సాహం

**మంత్రి కందుల దుర్గేష్**



తిరుపతిరూరల్, మే 13 ప్రభాతవార్త:
రాష్ట్రంలో పర్యాటక రంగ అభివృద్ధికి ప్రభుత్వం వేగంగా చర్యలు తీసుకుంటోందని పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ తెలిపారు. తిరుపతిలో రిజెంటా దేవరాయ ఫోర్ స్టార్ హోటల్ను ప్రారంభించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. తిరుపతి, విశాఖపట్నంను ఐకానిక్ టూరిజం కేంద్రాలుగా అభివృద్ధి చేయడానికి రూ.1,000 కోట్లు ఖర్చు చేయనున్నట్లు వెల్లడించారు. పర్యాటక రంగానికి పారిశ్రామిక హోదా కల్పించి పెట్టుబడిదారులకు ప్రత్యేక రాయితీలు అందిస్తున్నామని చెప్పారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మార్గదర్శకత్వంలో 2029 నాటికి రాష్ట్రంలో 50 వేల హోటల్ గదులు ఏర్పాటు లక్ష్యంగా పెట్టుకున్నట్లు పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్ మాట్లాడుతూ.. ప్రముఖ హోటల్ సంస్థలు తిరు పతిలో పెట్టుబడులకు ముందుకు వస్తున్నాయని తెలి పారు. దీంతో తిరుపతి అంతర్జాతీయ స్థాయి పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చెందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

# తెలుగుతమ్ముళ్ళను ఊరిస్తున్న పదవులు

**-మహానాడు తరుముకొస్తున్నా మౌనమేలనో!?**



ప్రభాతవార్త–తిరుపతి:
అయినవారికి ఆకుల్లో కానివారికి కంచాల్లో అన్నట్లు అధికారంలో ఉన్న టిడిపి అధిష్టానం నిర్వాకం మారిందని కార్యకర్తలు బావురుమంటున్నారు. ఎన్నికలసమయంలో గుర్తుకు వచ్చే కార్యకర్తలు, పార్టీ నేతలు గెలిచి కుర్చీలు ఎక్కిన తరువాత గుర్తుకు రారనేది తెలుగుదేశంపార్టీ అధిష్టానంలో తేటతెల్లమైందని పలువురు సీనియర్ నేతలు ఆవేదనతో మండిపడుతుతున్నారు. 2024 ఎన్నికల్లో అధికారంలోకి రావడానికి టిడిపి అధిష్టానం జనసేన,బిజెపిలతో కలసి కూటమిగా ఏర్పాటు కావడం, తిరుపతి స్థానాన్ని జనసేన పార్టీకి కేటాయించడం, తదనంతర మార్పులతో చిత్తూరుకు చెందిన వైసిపి ప్రజాప్రతినిధి శ్రీనివాసులును తీసుకువచ్చి ఇక్కడ పోటీచేయించడం, గెలుపులో టిడిపి కీలకపాత్ర పోషించడం జరిగిపోయింది.రెండేళ్ళు కావస్తున్నా పార్టీకి కష్టపడిన తెలుగుతమ్ముళ్ళకు పదవులు రాకపోవడంతో విసిగిపోతున్నారు. మరో పదిరోజుల్లో టిడిపి మహానాడును నెల్లూరుజిల్లాలో భారీగా జరుపుకు నేందుకు సిద్ధమవుతున్నారు. ఈ నేపధ్యంలో సీనియర్నాయకులకు పదవులు లేకుంటే ఏం పోతామనే అసహనం వ్యక్తంచేస్తున్నారు. తిరుపతి,చిత్తూరుజిల్లాలో దాదాపు 14 నియోజకవర్గాల్లో 12మంది టిడిపి పార్టీకి చెందిన సిట్టింగ్ ఎమ్మెల్యేలే ఉన్నారు. మంత్రివర్గ కూర్పులో సిఎం సొంత జిల్లాకు ప్రాతినిధ్యం దక్కలేదు. పైగా పలమనేరు నుండి అమరనాథరెడ్డి ఒక్కరే సీనియర్ నేత. మిగిలిన వాళ్ళంతా అంతా కొత్తగా తోలిసారిగా ఎంఎల్ఎగా పోటచేసి గెలిచినవారే. వీరికి అనుభవం లేకపోవడంతో ఉన్న పరిస్థితుల్లో చంద్రబాబు తన సొంతజిల్లాలో ఎంఎల్ఎలకు తగిన ప్రాధాన్యత ఇవ్వలేకపోయారు. ఇదే సర్వేతోనే మూడు విడతల నామినేటెడ్ పదవుల పందేరంలో కూడా తిరుపతి జిల్లాకు,ఉమ్మడి చిత్తూరుజిల్లాకు టిడిపి సీనియర్ నేతలకు మొండిచేయే చూపారు. సొంత జిల్లాకు చెందిన సీనియర్ నేతలకు ఎవరికీ పదవులు దక్కలేదు. పైగా నియోజకవర్గాల్లో నేతల పనితీరుపై ఎంఎల్ఎల అభిప్రాయం తీసుకుని వారి మాటగా నేతలకు పదవులు ఇవ్వడం రాజకీయపార్టీల్లో ఉన్న వాస్తవం. అయితే టిడిపి అందుకు భిన్నంగా మారింది. సొంత పార్టీనేతలకు పదవులు ఇవ్వకపోవడంతో కార్యకర్తలు మండిపడుతున్నారు. ఉమ్మడి చిత్తూరు జిల్లాలో పార్టీకోసం పనిచేసిన వారికి కాకుండా వైసిపి,కాంగ్రెస్ పార్టీల నుండి వచ్చిన నేతలకు పదవులు ఇవ్వడం ఎంతవరకు సమంజసమనే గొంతు విప్పుతున్నారు. అమాస రాజశేఖర్రెడ్డికి పదవి, తుడ ఛైర్మన్గా రియల్టర్ దివాకర్రెడ్డికి ఇవ్వడం కూడా తొలినుండి వ్యతిరేకత వ్యక్తమవుతోంది. సీనియర్ పార్టీ నేతలు ఎస్సీ వినాయుడు, సూరా సుధాకర్రెడ్డి,బి.శ్రీధర్వర్మ, డాక్టర్ బాలసుబ్రమణ్యం, వి.పుష్పావతి యాదవ్, బుల్లెట్రమణ, బిజి కృష్ణయాదవ్ వంటి వాళ్ళున్నా పదవులు లేవు. పార్టీకి నష్టం తప్పదనేది కార్యకర్తలే బహిరంగంగా వ్యాఖ్యలు.

# కుప్పంలో అన్ని చెరువులకు కృష్ణాజలాలు

## - ప్రభుత్వవిప్ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్

శాంతిపురం, మే 13 ప్రభాతవార్త

సిఎం చంద్రబాబునాయుడు ఆదేశాలతో కుప్పం నియోజకవర్గంలోని అన్ని చెరువులకు కృష్ణాజలాలు చేరేలా చర్యలు తీసుకుంటున్నట్లు ప్రభుత్వవిప్, కడ పిఎసి ఛైర్మన్ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ పేర్కొన్నారు. బుధవారం మండలంలోని తుమ్మిశి వాదుల చెరువు వద్ద 44లక్షలతో చెరువు సుందరీకరణ పనులను ఆయన భూమిపూజ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 3700కోట్ల రూపాయల వ్యయంతో శ్రీశైలం నుంచి కుప్పానికి సిఎం చంద్రబాబునాయుడు హంద్రీ-నీవా కాలువల ద్వారా కృష్ణాజలాలు తెచ్చి చరిత్ర సృష్టించారన్నారు. కుప్పం ప్రా ంత రైతుల సాగునీటి కష్టాలు తీరుతున్నాయన్నారు. తుమ్మిశి చెరువు వద్ద వాకింగ్ ట్రాక్ ఏర్పాటు, పిల్లలు ఆడుకునేందుకు స్థల ం, చెరువు సుందరీకరణ పనులు చేపట్టడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు ఉదయ్‌కుమార్‌నాయుడు, కార్మిక బోర్డు సభ్యుడు విశ్వనాథనాయుడు, నేతలు జనార్ధనరెడ్డి, చంద్ర, మణి, గిరి, ఉయ్యాల జయరాంరెడ్డి, గోపాల్, హరినాథ్‌రెడ్డి,కార్యదర్శి మంజునాథ్, రాజే ంద్ర, మంజునాథ్‌రెడ్డి, ఆంజనేయరెడ్డి, బసవరాజు, చలపతి, నాగరాజు, రుద్రప్ప, సుగుణమ్మ, అనసూయ పాల్గొన్నారు.



చెరువు పనులు ప్రారంభిస్తున్న ప్రభుత్వవిప్ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్

# చిత్తూరు డివిజన్

చిత్తూరు, గంగాధరనెల్లూరు, పూతలపట్టు పలమనేరు, కుప్పం.

## నగర పరిశుభ్రత అందరి బాధ్యత

### - ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్‌నాయుడు పిలుపు



చిత్తూరు, మే 13 ప్రభాతవార్త: చిత్తూరు నగరంను పరిశుభ్రంగా వుంచడం అందరి బాధ్యత అని, అధికారులు, ప్రజలు తమ వంతు భాగస్వామ్యంతో నగరంను పరిశుభ్రంగా వుంచడం కోసం కృషి చేయాలని ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్‌నాయుడు పిలుపునిచ్చారు. మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో స్వచ్ఛ భారత్ మిషన్, సాధారణ నిధులతో పత్తి జంక్షన్ వద్ద నిర్మించిన సామూహిక మరుగుదొడ్లను బుధవారం ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్‌నాయుడు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నగరంలో పరిశుభ్రత పెంచడం, ప్రజల ఆరోగ్యంను కాపాడటంలో భాగంగా జన సమర్ధ ప్రాంతాల్లో సామూహిక మరుగుదొడ్లను అందుబాటులోకి తీసుకుస్తున్నామన్నారు. అలాగే మహిళలు, పురుషుల కోసం ప్రత్యేకంగా నిర్మించిన మరుగుదొడ్లను సద్వినియోగం చేసుకోవాలని, నగరంలో ఎక్కడా బహిరంగ మలమూత్ర విసర్జన వుండరాదన్నారు. స్వచ్ఛ సర్వేక్షణ్‌లో భాగంగా నగరంను అత్యుత్తమ నగరంగా తీర్చిదిద్దడానికి అధికారులు చేస్తున్న కృషికి ప్రజలు తమ వంతు భాగస్వామ్యం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ నరసింహప్రసాద్, మాజీ మేయర్ అముద, రాష్ట్ర మొదలియార్ కార్పొరేషన్ ఛైర్మన్ త్యాగరాజన్, ఎంహెచ్ఓ డాక్టర్ లోకేష్, నాయకులు వెంకటేష్‌యాదవ్, నరేష్, పచ్చయప్ప, భువనేశ్వరీ, ఈశ్వర్‌నాయుడు, రాణి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ వినాయక స్వామి ఉత్సవం



కుప్పం, మే 13 ప్రభాతవార్త

కుప్పం గ్రామదేవత శ్రీ తిరుపతి గంగమ్మ జాతర అట్టహాసంగా మొదలైంది. బుధవారం రాత్రి జాతర ప్రారంభంకు సూచికగా శ్రీ వినాయకస్వామి ఉత్సవాన్ని ఊరేగించారు. ఈసందర్భంగా స్వామివారిని విశేషంగా అలంకరించి ప్రత్యేక పూజలు చేపట్టిన అనంతరం ఉత్సవంను ఊరేగించారు.

## నేడు సచివాలయంలో ఒక నెల - ఒక గ్రామం

శాంతిపురం, మే 13 ప్రభాతవార్త

మండలంలోని తుమ్మిశి పంచాయతీలో ప్రజా సమస్యల పరిష్కారం కోసం అబకలదొడ్డి సచివాలయంలో ఒక నెల - ఒక గ్రామం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తహశీల్దార్ ప్రకాష్‌బాబు తెలిపారు. తుమ్మిశి పంచాయతీకి చెందిన ప్రజలు గురువారం సాయంత్రం 3గ ంటలనుంచి తమ సమస్యలను అబకలదొడ్డి సచివాలయంలో అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని కోరారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లలను చేర్పించాలి



రామకుప్పం, మే 13 ప్రభాతవార్త

ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లలకు నాణ్యమైన విద్యను అందించడం జరుగుతుందని పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్చాలని ఉపాధ్యాయులు కోరారు. బుధవారం విజలాపురం జడ్పీ హైస్కూల్ ఉపాధ్యాయులు, ఎస్ఎ ంసి ఛైర్మన్ గ్రామంలో పిల్లల తల్లిదండ్రులను కలసి ప్రచారం నిర్వహించారు. ప్రభుత్వ బడుల్లో చదివే పిల్లలకు పుస్తకాలు, యూనిఫా ం, మధ్యాహ్న భోజనం, తల్లికివందనం పథకంలో లబ్ది కలుగుతుందన్నారు. ఇతర మౌలిక వసతులు సైతం ప్రభుత్వ బడుల్లో ఉన్నాయన్నారు. కార్యక్రమంలో ఎస్ఎంసి ఛైర్మన్ కృష్ణారెడ్డి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## నాణ్యమైన విత్తనాలతోనే అధిక దిగుబడి



రామకుప్పం, మే 13 ప్రభాతవార్త

రైతులు పంటలసాగుకు నాణ్యమైన విత్తనాలు వాడితే అధిక దిగుబడి సాధ్యమవుతుందని వ్యవసాయ శాస్త్రవేత్తలు డాక్టర్ కదిరి మోహన్, సహజ దేవా పేర్కొన్నారు. మండలంలోని రామాపురం తాండాలో ఆచార్య ఎన్‌జి రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం అధ్వర్యంలో రైతులకు విత్తనాల ప్రాముఖ్యతపై అవగాహన కార్యక్రమం చేపట్టారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ విత్తనాల ఎంపిక, సా ంకేతిక పరిజ్ఞానం, యాజమాన్య పద్ధతులు, సస్యరక్షణ గురించి వివరించారు. అలాగే రైతులు ప్రకృతి వ్యవసాయంపై మక్కువ చూపాలన్నారు. అనంతరం రైతులకు టార్పాలిన్ పట్టలు, విత్తనాలు, వ్యవసాయ సంబంధిత పుస్తకాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో బాలాజీ నాయక్, రైతులు పాల్గొన్నారు.

## గంగజాతరలో మజ్జిగ పంపిణీ

బైరెడ్డిపల్లి, మే 13 ప్రభాతవార్త

స్థానిక మహతి ఫౌండేషన్ నిర్వాహకులు పలమనేరు గంగజాతరలో భక్తులకు ఉచితంగా మజ్జిగను పంపిణీ చేశారు. భక్తులకు వేసవి దృష్ట్యా ఉచితంగా రెండు రోజులపాటు మజ్జిగను ఏటా అందిస్తున్నట్లు ట్రస్ట్ వ్యవస్థాపకులు నాగరాజు తెలిపారు.

## యాబై కుటుంబాలు తెదేపాలో చేరిక



శాంతిపురం, మే 13 ప్రభాతవార్త

మండలంలోని దండికుప్పం పంచాయతీ నల్లరాళ్లపల్లి గ్రామంకు చెందిన యాబై కుటుంబాలు ప్రభుత్వ విప్, కడ పిఎసి ఛైర్మన్ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ సమక్షంలో రుక్మానందరెడ్డి అధ్వర్యంలో బుధవారం తెలుగుదేశం పార్టీలో చేరాయి. ప్రభుత్వవిప్ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి సాదర ంగా ఆహ్ ్వనించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ సిఎం చంద్రబాబునాయుడు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై తాము పార్టీలో చేరుతున్నట్లు తెలిపారు. ప్రభుత్వవిప్ డాక్టర్ కంచర్ల శ్రీకా ంత్ మాట్లాడుతూ రానున్న స్థానిక సంస్థ ల ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల విజయానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు ఉదయ్‌కుమార్, కార్మిక బోర్డు సభ్యుడు విశ్వనాథనాయుడు, నేతలు జనార్ధనరెడ్డి, గిరి, మణి, పిఎసిఎస్ ఛైర్మన్ గోపాల్, శేఖర్, నాగరాజు, శివ, రు ద్రప్ప, విజయ్‌కాంత రెడ్డి,సుగుణమ్మ, అనసూయ, శ్యామలమ్మ, శరణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు. కాగా దండికుప్పం గ్రామంలో సైతం ఇరవై కుటుంబాలు తెదేపాలో చేరాయి.

## ఉపాధి కూలీల సంఖ్య పెంచాలి



శాంతిపురం, మే 13 ప్రభాతవార్త

మండలంలో ఉపాధిహామీ పనులు చేపట్టే కూలీల స ంఖ్య 2500మందికి తగ్గకుండా ఉండాలని ఎంపిడిఓ ఎపిఆర్ కుమార్ ఆదేశించారు. బుధవారం మండల కార్యాలయంలో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎన్ఎంఎంఎస్ యాప్ ద్వారా ప్రతి రోజు పని ప్రాంతంలో పనికి ముందు, తర్వాత ఫోటోలు తప్పక అప్‌లోడ్ చేయాలన్నారు. జలశక్తి అభియాన్ కార్యక్రమంలో భాగంగా ప్రతి రోజు యాభై ఫోటోలకు తగ్గకుండా నమోదు చేయాలన్నారు. అలాగే బిల్లుల చెల్లింపు ఆలస్యం కాకుండా సిబ్బంది చొరవ చూపాలన్నారు. ఎవరైనా నిర్లక్ష్యం చూపితే చర్యలు తప్పవని హెచ్చరించారు. సమావేశంలో ఎపిఓ రెడ్డెమ్మ, టిఎలు, ఎఫ్ఎలు పాల్గొన్నారు. అంతకుముందు ఎంపిడిఓ ఎపిఆర్ కుమార్ మండలంలోని శివరాంపురం, గట్టూరు గ్రామాల్లో పర్యటించి తాగునీటి సరఫరాకు నూతన పైపులైన్ల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామన్నారు. సంబంధిత ప్రతిపాదనలు రూపొందించాలని అధికారులను ఆదేశించారు. అనంత రం గృహ గణన సర్వేను పరిశీలించారు. ప్రజలు రోడ్లపై చెత్త వేయకుండా ఇ-ఆటోలకు అందించా లన్నారు. కార్యక్రమంలో కార్యదర్శి గిరిబాబు, నేతలు ఆనందరెడ్డి, ఖాసీంసాబ్, రఫీక్ పాల్గొన్నారు.

## అధ్యాపకులు నైపుణ్యాలను నిరంతరం పెంచుకోవాలి




### - కెఇసి వైస్‌ఛైర్మన్ డాక్టర్ సునీల్ రాజ్

కుప్పం, మే 13 ప్రభాతవార్త

అధ్యాపకులు తమలోని జ్ఞానాన్ని, నైపుణ్యాలను నిరంతరం పెంచుకుని ఆధునీకరించుకోవాలని కుప్పం ఇంజనీరింగ్ కాలేజ్ ఛైర్మన్ డాక్టర్ సునీల్ రాజ్ పేర్కొన్నారు. బుధవారం కుప్పం ఇంజనీరింగ్ కాలేజ్‌లో డేటా అనలిటిక్స్ యూజింగ్ పైథాన్ అనే అంశంపై ఐసిటి అకాడమీ సహకారంతో ఐదు రోజుల ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం(ఎఫ్‌డిపి)ను నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా డాక్టర్ సునీల్ రాజ్ మాట్లాడుతూ ప్రస్తుత సా ంకేతిక పరిణామాలకు అనుగుణంగా విద్యార్థులను పరిశ్రమల అవసరాలకు సిద్ధం చేయాలంటే అందుకు అధ్యాపకులు కూబడా తమ నైపుణ్యాలు పెంచుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఐసిటి అకాడమీ స్టేట్ హెడ్ డాక్టర్ దినకర్‌రెడ్డి మాట్లాడుతూ డేటా అనలిటిక్స్, పైథాన్ రంగాల్లో అధా ్యపకులు తమ నైపుణ్యం పెంపొందించుకోవాలని సూచించారు. అలాగే ఎఫ్‌డిపి లక్ష్యాల గురించి వివరించారు. ప్రిన్సిపాల్ డాక్టర్ సుధాకర్‌బాబు, ఐసిటి అకాడమీ కెడిఓ డాక్టర్ జయకుమార్, టెక్నికల్ శిక్షకుడు రాకేష్, అధ్యాపకులు పాల్గొన్నారు.



## కిషోరి వికాసం నా అవసరాలు - మన సవాళ్లు

పులిచెర్ల, మే 13, ప్రభాతవార్త

మండలం మంగళంపేట సచివాలయంలో కిషోరి వికాసం వేసవి శిక్షణ కార్యక్రమంలో భాగంగా ఈరోజు పిల్లలు అవసరాలు ఎదుర్కొనే సవాళ్లు అనే అంశంపై కిషోర్ వికాసం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పులిచర్ల సిడిపిఓ వాణిశ్రీ దేవి మాట్లాడుతూ పిల్లల సంపూర్ణ వికాసానికి ఆరోగ్యము విద్యతో పాటు ఆరోగ్యకరమైన సమతల ఆహారం ఎంతో అవసరమని తెలియజేశారు. అలాగే పిల్లల యొక్క అవసరాల గురించి వాళ్ళు ఎదుర్కొనే సమస్యల గురించి వాటిని ఎలా నివారించాలి అనే విషయాలపై క్లుప్తంగా వివరించారు పిల్లలందరూ ఇంటి దగ్గర నుంచి సమాజం వరకు పాఠశాలలో కూడా

## మండల కార్యాలయం వద్ద మహిళల ధర్నా



పెద్దపంజాణి, మే13 ప్రభాతవార్త:

తమగ్రామంలో తాగునీటి సమస్యను పరిష్కరించాలంటూ మండలంలోని బొమ్మలకుంట గ్రామానికిచెందిన మహిళలు బుధవారం మండలకార్యాలయం ఎదుట ఖాలీబిందెలతో దర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు మాట్లాడుతూ మండువేసవిలో తాగేందుకు నీరులేక తీవ్ర అవస్థలు పడుతున్నట్లు ఆవేదన వ్యక్తంచేసారు. గ్రామంలోఉన్న బోరుమోటారు మరమ్మతుకు గురై ఆరునెలలు గడిచినా ఇప్పటివరకూ సంబందిత అధికారులు పట్టించుకుపోకపోవడంతోనే ఈ పరిస్థితి నెలకొందని మహిళలు పేర్కొన్నారు. తాగునీటికోసం మండుటెండలో వ్యవసాయ బావులను పొలాలను ఆశ్రయించాల్సివస్తోందని ఆవేదన వ్యక్తం చేసారు. విషయం తెలుసుకున్న పంచాయతీ కార్యదర్శి లతారమేష్ అక్కడికి చేరుకుని కొత్తబోరుమోటారు బిగించి నీటిసమస్యను పరిష్కరిస్తామని హామీఇవ్వడంతో మహిళలు దర్నాను విరమించారు.

## ఉపాధి హామీ పనులను తనిఖీ చేసిన పిడి



పాలసముద్రం, మే 13 ప్రభాతవార్త :

మండలంలోని గ్రామీణ ప్రాంతాల్లో జరుగుతున్న ఉపాధి హామీ పనులను ద్వామా పిడి ఆకస్మికంగా తనిఖీ చేశారు. పనుల నాణ్యత, కార్మికుల హాజరు, మస్టర్ రోల్స్ నమోదు వంటి అంశాలను పరిశీలించారు. పనులు ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా జరుగుతున్నాయా లేదా అనే విషయాన్ని సంబంధిత అధికారులను ఆరా తీశారు. ఈ సందర్భంగా పనిస్థలాల్లో కార్మికులతో మాట్లాడి వారికి అందుతున్న వేతనాలు, సౌకర్యాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. పనులు పారదర్శకంగా నిర్వహించాలని, ఎటువంటి అవకతవకలు చోటుచేసుకోకుండా అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించార. గ్రామాల్లో అభివృద్ధి పనులతో పాటు కార్మికులకు ఉపాధి కల్పించడమే ప్రభుత్వ లక్ష ్యమని అధికారులకు సూచించారు.. తనిఖీలలో మండల అభివృద్ధి అధికారి సతీష్, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ ఏపో మార్గరెట్, సచివాలయ సిబ్బంది, ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## వైభవంగా ముత్తు గంగమ్మ జాతర



పెనుమూరు, మే 13 ప్రభాతవార్త:మండల పరిధిలోని ఉగ్రాణంపల్లి గ్రామంలో బుధవారం ముత్తు గంగమ్మ జాతర ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బుధవారం ఉదయం అమ్మవారికి వేసిన తెరను తొలగించి భక్తులకు దర్శనభాగ్యం కల్పించారు. ఈ సంద ర్భంగా మహిళలు అం బలి పోసి, పొంగళ్ళు పెట్టి వారి మొక్కులు తీ ర్చుకున్నారు. సాయంత్రం 6 గంటల వరకు అమ్మవారి దర్శన భాగ్యం భక్తులకు కల్పించారు. అనంతరం గంగమ్మ నిమజ్జన కార్యక్రమం నిర్వహించారు. ఊరేగింపుగా గంగమ్మను నిమజ్జనానికి తరలించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఐ.మురళీకుమార్‌రెడ్డి, గుణశేఖర్‌రెడ్డి, కనకరాజారెడ్డి, రాజశేఖర్‌రెడ్డి, తులసీరామ్‌రెడ్డి, జీవన్‌రెడ్డి, ప్రతాప్‌రెడ్డి, రమణారెడ్డి, చందు, దేవి, రవి, ప్రవీణ్, సాయి తదితరులు పాల్గొన్నారు.

## కారు ఢీకొని ఇరువురికి తీవ్రగాయాలు



తవణంపల్లి, మే 13 ప్రభాతవార్త:

కారు ఢీకొని మోటర్ సైకిల్‌పై వెళ్తున్న ఇద్దరికి తీవ్ర గాయాలు అయిన సంఘటన మండలంలోని అరగొండ-చిత్తూరు రహదారి గల్లావాళ్ళవూరు గ్రామ సమీపంలో బుధవారం ఉదయం జరిగింది. సంఘటనకు సంబంధించి స్థానిక ఎస్ఐ రమేష్‌కుమార్ కథనం మేరకు వివరాలిలా వున్నాయి. చిత్తూరు నుండి అరగొండ వైపుకు వెళ్తున్న కారును డ్రైవర్ అజాగ్రత్తగా, నిర్లక్ష్యంగా నడుపుతూ ఎదురుగా వస్తున్న మోటర్ సైకిల్‌ను ఢీకొన్నాడు. ఈ ప్రమాదంలో మోటర్ సైకిల్ నడుపుతున్న వివిఎస్ మురళీ, వెనుకవైపు కూర్చున్న ఎ.చరణ్‌లకు తీవ్ర గాయాలు అయ్యాయి. వారిని వెంటనే 108 అంబులెన్స్ ద్వారా చికిత్స నిమిత్తం చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రమేష్‌కుమార్ తెలిపారు.

## సిబిఎస్ఇ ఇంటర్ ఫలితాల్లో అమర్‌రాజ విజయఢంకా

తవణంపల్లి, మే 13 ప్రభాతవార్త:



మండలంలోని దిగువమాఘంలోని అమర్‌రాజా విద్యాలయ విద్యార్థులు బుధవారం విడుదలైన సిబిఎస్ఇ ఇంటర్మీటియేట్ ఫలితాల్లో అద్భుత ప్రతిభ కనబరచి విద్యా సంస్థకు కీర్తి పతకంను ఎగురవేశారు. పాఠశాల నుండి మొత్తం 72 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరై ఉత్తమ ఫలితాలు సాధించినట్లు పాఠశాల హెడ్మాస్టర్ జయశ్రీ తెలిపారు. ఈ మేరకు ఎ.బ్రహ్మిణి(కామర్స్) 472 మార్కులతో మొదటి స్థానం, ఎం.షమిత(ఎంపిసి) 465 మార్కులతో ద్వితీయ స్థానం, ఎస్.పావని(కామర్స్) 462 మార్కులతో తృతీయ స్థానం సాధించినట్లు ఆమె తెలిపారు. అలాగే పలువురు విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించడం జరిగిందన్నారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను హెడ్మాస్టర్ జయశ్రీ అభినందించారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

కుప్పం, మే 13 ప్రభాతవార్త

మహదేవ మంగళం - పలమనేరు లైన్‌లో 220కెవి విద్యుత్ సబ్‌స్టేషన్ లైన్‌లో మరమ్మత్తుల కారణంగా గురువారం విద్యుత్ సరఫరాలో అత్యవసర సమయంలో అంతరాయం ఉంటుందని రెస్కో ఛైర్మన్ ప్రతాప్‌కుమార్, రెస్కో ఎండి సోమశేఖర్ తెలిపారు. కుప్పం, శాంతిపురం, వి.కోట, బైరెడ్డిపల్లి, పలమనేరు మండలాల్లో ఉదయం 8గంటలనుంచి సాయంత్రం 6గంటలలోపు ఏదేని అత్యవసర సమయంలో విద్యుత్ అంతరాయం ఉండవచ్చని లేకుంటే ఉండదన్నారు.

# తిరుపతి డివిజన్

## జాతర నిర్వాహకులకు రాయలసీమ రంగస్థలం అభినందనలు



తిరుపతి, మే 13 ప్రభాతవార్త:
ఎంతో ప్రాధాన్యత ఉన్న తాతయ్యగుంట గంగమ్మ ఆలయంలో జాతర వేడుకలు వారంరోజులు ప్రశాంతంగా నిర్వహించడం ఎందరో అధికారులు, ఆలయ పాలకమండలి పనితీరు నిదర్శనమని రాయలసీమ రంగస్థలం చైర్మన్ గుండాల గోపినాథ్ రెడ్డి తెలిపారు. ఆలయ చైర్మన్ నైనార్ మహేష్ యాదవ్‌తో బాటు ఆలయ ఈవో జయకుమార్ జాతర నిర్వహణలో భాగస్వాములైన ప్రతి ఒక్కరికీ రాయలసీమ రంగస్థలం చైర్మన్ గుండాల గోపినాథ్ రెడ్డి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. గతంలో ఎన్నడూ లేని విధంగా సామాన్య భక్తులకు అధిక ప్రాధాన్యత కల్పిస్తూ, విస్తృత స్థాయిలో ఏర్పాట్లు చేసి, పటిష్టమైన బందోబస్తు నడుమ తొమ్మిది రోజుల పాటు గంగమ్మ జాతరను అత్యంత వైభవంగా నిర్వహించడం అభినందనీయమని పేర్కొన్నారు. జాతర విజయవంతానికి వివిధ ప్రభుత్వ శాఖలు, స్థానిక ప్రజాప్రతినిధులు, యువత, స్వచ్ఛంద సేవా సంస్థలు, పోలీసు శాఖ, పారిశుద్ధ్య సిబ్బంది అందించిన సహకారం ఎంతో కీలకమైందన్నారు. ముఖ్యంగా ఆలయ చైర్మన్, ఈవో, ఆలయ ఉద్యోగులు సమన్వయంతో పనిచేసి భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయడం ప్రశంసనీయమని కొనియాడారు. భక్తుల సౌకర్యం, భద్రతను దృష్టిలో ఉంచుకుని సమర్థవంతంగా జాతర నిర్వహించిన ప్రతి ఒక్కరికీ మరోసారి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు గుండాల గోపినాథ్ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాయలసీమ రంగస్థలం చైర్మన్ గుండాల గోపినాథ్ రంగస్థలం సభ్యులు తొండము నాటి సుబ్రహ్మణ్యం రెడ్డి కన్నప్ప గారి కేశవులు తదితరులు పాల్గొన్నారు.

## కాలువలలో ప్లాస్టిక్ వ్యర్థాలు చెత్తాచెదారం వేయొద్దు

### 34 లక్షల నిధులతో వెల్నెస్ సెంటర్ కు భూమిపూజ...



రేణిగుంట, మే 12 ప్రభాతవార్త
కాలువలలో ప్లాస్టిక్ వ్యర్థాలు చెత్తాచెదారం వేయొద్దని జి పాలెం టిడిపి సీనియర్ నాయకులు రాజశేఖర్ రెడ్డి కోరారు. జి పాలెం పంచాయతీ కుర్ర కాలువ ప్రధాన కాలువనందు పేరుకుపోయిన వ్యర్థాలను మంగళవారం టిడిపి సీనియర్ నాయకులు జెసిబి తో తొలగింపజేశారు. కాలువలో పేరుకుపోయిన చెత్త వల్ల ఆ పరిసర ప్రాంతాల్లో దుర్గంధం, కాలువ నీరు ముందుకు వెళ్లలేక పక్కలకు రావడంతో ప్రజలు బురదలో నడుచుకుంటూ చాలా ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ప్రజల ఇబ్బందులను గుర్తించిన స్థానిక నాయకులు రాజశేఖర్ రెడ్డి జెసిబి సహాయంతో కాలువలో పేరుకుపోయిన చెత్తను తొలగింపజేశారు. ఈ సందర్భంగా ఆయన ప్రభాతవార్త ప్రతినిధితో మాట్లాడుతూ జి పాలెం పంచాయితీకి మహర్దశ వస్తుందని తెలిపారు. పాపానాయుడు పేట రోడ్డు నుండి పద్మా నగర్ ఎస్సీ కాలనీ వరకు 64 లక్షల రూపాయల నిధులు మంజూరయ్యాయని త్వరలో రోడ్డు పనులు ప్రారంభిస్తామని తెలిపారు. గురువారం జి పాలెం పంచాయతీలోని పద్మా నగర్ నందు 34 లక్షల రూపాయల నిధులతో వెల్నెస్ సెంటర్ కు భూమి పూజ చేస్తున్నట్లు కార్యదర్శి సుబ్బారెడ్డి తెలిపారు.

## మాధవరెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన బొజ్జల



రేణిగుంట మే 13 ప్రభాతవార్త
ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి ఆయన సతీమణి రిషిత రెడ్డి రేణిగుంట మండల సీనియర్ టిడిపి నాయకుడు మాధవరెడ్డి కుటుంబాన్ని బుధవారం పరామర్శించారు. మాధవరెడ్డి కోడలు గాయత్రి రెడ్డి ఇటీవల మృతి చెందారు. కర్మ క్రియలలో భాగంగా ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి సతీ సమేతంగా రేణిగుంట మండలం వెంకటాపురం పంచాయతీ తిమ్మయ్య గుంట గ్రామానికి చేరుకొని మాధవరెడ్డి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. మాధవరెడ్డిని ఆయన కుమారుడిని కుటుంబ సభ్యులను ధైర్యంగా ఉండాలన్నారు.

## ఉపాధిహామీ పనుల్లో మహిళకు పురుగు కాటు



నాగలాపురం, మే 13 ప్రభాతవార్త:
నాగలాపురం మండలంలో ఉపాధిహామీ పనులకు వెళ్లిన ఓ మహిళను పాముకాటు వేసిన ఘటన బుధవారం ఉదయం చోటు చేసుకుంది. నాగలాపురం నటరాజగుంటకు చెందిన ప్రేమ అనే మహిళను నాగలాపురం పరిధిలోని అటవీ ప్రాంతంలో ఉపాధిహామీ పనుల్లో పాల్గొన్నగా ఆకస్మాత్తుగా ఓ పాము కాటేసింది. దీంతో సహచర కార్మికులు వెంటనే ఆమెను నాగలాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు. అక్కడ ప్రాథమిక చికిత్స అందించిన వైద్యులు పరిస్థితిని గమనించి మెరుగైన చికిత్స కోసం నగరి ఏరియా ఆస్పత్రికి తరలించారు. అలాగే ఆమెను రెండు రోజుల పాటు వైద్యుల పర్యవేక్షణలో ఉంచా లని డాక్టర్లు సూచించినట్లు సమాచారం. ప్రస్తుతం ఆమె ఆరోగ్య పరిస్థితిపై పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. ఉపాధిహామీ పనుల్లో ఫీల్డ్ అసిస్టెంట్లు, టెక్నికల్ అసిస్టెంట్లు ఉపాధిహామీ పనుల వద్ద సక్రమంగా హాజరు కాకపోవడం కూలీలకు సరైన వసతులు కల్పించకపోవడం నాగలాపురం మండలంలో తరచూ ఇలాంటి ప్రమాదాలు జరుగుతున్నాయని ఏపీవో అధికారులకు సరైన ఇంస్ట్రక్షన్ ఇవ్వకపోవడం ఇలాంటి ప్రమాదాలు జరగడానికి గల కారణమని కూలీలు తెలియజేస్తున్నారు.

## రుయా ఆసుపత్రి చిన్న పిల్లల విభాగానికి కుర్చీలు వితరణ



తిరుపతి హెల్త్, మే 13, ప్రభాతవార్త
ఎస్వీ వైద్య కళాశాల, రుయా ఆస్పత్రి, చిన్నపిల్లల విభాగమునకు రూపాయలు 50,000 విలువ చేసే కుర్చీలు, వైద్య విద్యార్థులు కూర్చునుటకు కుర్చీలను వితరణ చేశారు. ఎంబీబీఎస్ 2020 సంవత్సరం వైద్య కళాశాలలో వైద్య విద్యను పూర్తి చేసిన యూజీ వైద్య విద్యార్థులు వారు చదువుకున్న కళాశాలకు తోటి విద్యార్థులు డిమాంస్ట్రేషన్ తరగతి గదిలో కూర్చుని వైద్య విద్యను అభ్యసించుట కొరకు, శ్రద్ధగా వినడం కొరకు, అసౌకర్యం లేకుండా ఉండాలని ఒక ముఖ్య ఉద్దేశంతో వారు సహాయ సహకారాలు అందించడమే కాకుండా పేద రోగులకు మెరుగైన వైద్యం అందించి, ఉత్తమమైన వైద్యులుగా సంఘానికి పనికి వచ్చే పనులు చేస్తున్న వీరిని అభినందించక తప్పదు అని డాక్టర్ మనోహర్ తెలిపారు. వైద్య విద్యలో మెరుగైన వైద్యం అందిస్తూ ఇలాంటి వైద్య విద్యార్థులు తయారు చేయడం చాలా సంతోషదాయకమని ఈ సందర్భంగా రుయా ఆసుపత్రి సూపరిటెండెంట్ డాక్టర్ మనోహర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి చిన్నపిల్లల విభాగాధిపతి డాక్టర్ ఏ.ఎస్ కిరీటి, వైద్య విద్యార్థులు, ఎస్.వి.వైద్య కళాశాల పి.ఆర్‌ఓ. వీర కిరణ్ తదుతరులు పాల్గొన్నారు.

## గంగమ్మ జాతరలో పాల్గొన్న టీడీపీ జిల్లాఅధ్యక్షుడు షణ్ముగంరెడ్డి

పుత్తూరు రూరల్, మే 13 ప్రభాతవార్త:



పుత్తూరు మున్సిపాలిటీ 1వ వార్డు పాత పల్లూరు గ్రామంలో నిర్వహించిన గంగమ్మజాతర మహోత్సవంలో చిత్తూరు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు షణ్ముగంరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా గంగమ్మ అమ్మ వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి ఆశీస్సులు పొందారు. అనంతరం గంగమ్మ అమ్మవారి దర్శనం చేపించి శాలువలతో సత్కరించి పూలమాల వేసి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో వినాయకంరెడ్డి, గణేష్‌రెడ్డి, బొబ్బిలి రెడ్డి, వేలురెడ్డి, గంగిరెడ్డి, అజిత్‌రెడ్డి, కాలప్పరెడ్డి, శివకుమార్‌రెడ్డి, స్థానిక టీడీపీ నాయకులు, కార్యకర్తలు, యువత, గ్రామ పెద్దలు, మహిళలు పాల్గొన్నారు.

## నీట్ లీక్‌తో విద్యార్థుల భవిష్యత్తు అంధకారంలో

### విద్యార్థి నాయకులు




తిరుపతి విద్య, మే 13 ప్రభాతవార్త
నీట్‌యూజీ (నీట్ యూ జి 2026) ప్రవేశ పరీక్ష ప్రశ్నపత్రం లీక్ కావడం, అనంతరం పరీక్ష రద్దు కావడంపై నిరసన వ్యక్తం చేస్తూ ఏఐఎస్ఎఫ్, ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో తిరుపతిలోని ఎం.ఆర్.పల్లి సర్కిల్ వద్ద బుధవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి బండి చలపతి, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం. సాయి కుమార్, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు పవిత్ర, జిల్లా కార్యదర్శి అక్బర్, ఏఐఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ఉదయ్ కుమార్, జిల్లా కార్యదర్శి సి. ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్టీఏ) పరీక్షల నిర్వహణలో పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. నీట్ పరీక్షలో మొత్తం 720 మార్కులకు గాను సుమారు 600 మార్కులకు సంబంధించిన ప్రశ్నలు లీక్ అయ్యాయని, 180 ప్రశ్నలలో 15 ప్రశ్నలు ముందుగానే బయటకు వచ్చాయని, ముఖ్యంగా కెమిస్ట్రీ విభాగానికి చెందిన సుమారు 120 ప్రశ్నలు యథాతథంగా లీక్ అయినట్లు పేర్కొన్నారు. కోట్ల రూపాయల లావాదేవీలతో ఈ కుంభకోణం జరిగి, అర్హులైన పేద విద్యార్థులకు తీవ్ర అన్యాయం జరిగిందని విమర్శించారు. దేశవ్యాప్తంగా ఒకే విధమైన కేంద్రీకృత పరీక్షా విధానం అమలు చేయడం వల్లే ఇలాంటి అవినీతి, ఎగ్జామ్ మాఫియాలకు అవకాశం కలిగిందని నాయకులు ఆరోపించారు. కోచింగ్ సెంటర్ల దోపిడీ పెరగడమే కాకుండా, విద్యార్థుల్లో అభద్రతా భావం కూడా పెరుగుతోందన్నారు. పేపర్ లీక్ ఘటనపై ఉన్నత స్థాయి విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని, విద్యార్థులు ఎదుర్కొన్న మానసిక వేదన, ఆర్థిక నష్టాలకు ఎన్టీఏ నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. అలాగే ఎన్టీఏను రద్దు చేసి, పరీక్షల నిర్వహణ బాధ్యతలను రాష్ట్ర ప్రభుత్వాలకు అప్పగించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నగర కార్యదర్శి వినయ్, ఎస్ఎఫ్ఐ నగర కార్యదర్శి తేజ, నాయకులు అనిత, ఓం రాజ్, చరణ్, రెడ్డి కుమార్, మహేష్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## బాలుకి మద్దతుగా తిరుపతి వైయస్ఆర్ కాంగ్రెస్



తిరుపతి కలెక్టరేట్, మే 13 ప్రభాతవార్త :
తిరుపతి సమన్వయకర్త భూమన అభినయ్ రెడ్డి ఆదేశాల మేరకు ఉమ్మడి చిత్తూరు జిల్లా యువజన విభాగం అధ్యక్షుడు ఉదయ్ వంశీ ఆధ్వర్యంలో తిరుపతి బస్టాండ్ వద్ద అంబేద్కర్ విగ్రహం దగ్గర బుధవారం వైస్సార్సీపీ యువజన విభాగం ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. కూటమి ప్రభుత్వ అక్రమ కేసులు, పోలీసుల వేధింపులకు వ్యతిరేకంగా యువజన విభాగం ఆగ్రహం వ్యక్తం చేసింది. కర్నూలులో వైఎస్ఆర్సీపీ యువజన విభాగం సిటీ ప్రెసిడెంట్ బాలు పై కర్నూలు త్రీ టౌన్ పోలీసుల వేధింపులు కొనసాగుతున్నాయని నాయకులు ఆరోపించారు. తనపై జరుగుతున్న వేధింపులను తట్టుకోలేక తీవ్ర మనస్తాపానికి గురైన బాలు చేయి కోసుకుని ఆత్మహత్యాయత్నానికి పాల్పడటం బాధాకరమని పేర్కొన్నారు. ఈ ఘటనపై రాష్ట్రవ్యాప్తంగా వైస్సార్సీపీ శ్రేణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని, అక్రమ కేసులను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ తిరుపతి బస్టాండ్ వద్ద అంబేద్కర్ విగ్రహం దగ్గర నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నగరఅధ్యక్షుడు, వైయస్సార్‌కాంగ్రెస్‌పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువత పాల్గొన్నారు.

## మనోధైర్యంతో క్యాన్సర్ మహమ్మారిని నిర్మూలించవచ్చు

తిరుపతి కలెక్టరేట్, మే 13 ప్రభాతవార్త :




రాష్ట్రీయ సేవా సమితి (రాస్) ప్రధాన కార్యదర్శి డాక్టర్. వెంకటరత్నం సూచనల మేరకు వేమూరు గ్రామ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల నందు ఉచిత క్యాన్సర్ వైద్య పరీక్షలు నిర్వహించడం జరిగింది. ముఖ్యఅతిథిగా విచ్చేసిన టాటా ట్రస్ట్ క్యాంపు కో ఆర్డినేటర్ హేమంత్ కుమార్ మాట్లాడుతూ మహిళల కోసం రాస్ చేస్తున్న వివిధ సేవా కార్యక్రమాలు అభినందనీయమని తెలిపారు. క్యాన్సర్ బారిన పడ్డారన్న సంగతి తెలియగానే చాలామంది గుండె నిబ్బరాన్ని కోల్పోతారు. క్యాన్సర్ కంటే వారిని భయమే మానసికంగా కుంగదీసి చంపేస్తుంది. క్యాన్సర్ వ్యాధి సోకినవారికి జీవితం మీద ఆశలు కల్పించే విధంగా వారిలో మనోధైర్యాన్ని నింపే విధంగా రాస్ కృషి చేస్తుంది తెలిపారు. 50!! మందుల వల్ల నయం అవుతాయి మరో 50!! సంకల్పబలం వల్లే సాధ్యమవుతుంది. అనంతరం డాక్టర్ వెంకయ్య బాబు మాట్లాడుతూ క్యాన్సర్ మహమ్మారి ప్రపంచవ్యాప్తంగా కొన్ని వేల మందిని పొట్టన పెట్టుకుంటున్నది. ధూమపానం, మద్యపానం, పురుగుల మందులు అవశేషాలు ఉన్న ఆహార పదార్థాలు తీసుకోవడం వంటివి క్యాన్సర్ కు ప్రధాన కారణాలుగా వైద్యులు చెబుతున్నారు. కొన్ని సందర్భాలలో చిన్నారులు మహిళలు క్యాన్సర్ బారిన పడుతున్నారు. క్యాన్సర్ ప్రాణాలను హరించే ప్రాణాంతకర వ్యాదే కానీ ప్రాథమిక దశలో గుర్తిస్తే ఈ మహమ్మారిని జయించవచ్చు అని తెలిపారు. అనంతరం 100 మందికి బిపి, షుగర్, హెపటైటిస్ మరియు క్యాన్సర్ పరీక్షలు నిర్వహించడం తో పాటు నిరుపేద వృద్ధులను గుర్తించి వారికి చేతికర్రలు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో టాటా ట్రస్ట్ ఆసుపత్రి సిబ్బందితోపాటు నాగేశ్వర్, సత్యనారాయణ, హేమావతి, క్లస్టర్ లీడర్ విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు పల్లాకు చిత్రపటం

తిరుమల, మే 13ప్రభాతవార్తప్రతినిధి:
కలియుగప్రత్యక్షదైవం శ్రీవారి దర్శనార్థం తిరుమలకు కుటుంబ సమేతంగా విచ్చేసినటువంటి రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్ యాదవ్‌ని స్థానికులు మర్యాదపూర్వకంగా కలిశారు. తిరుపతి నియోజకవర్గ ఆర్గనైజింగ్ సెక్రటరీ వెంకటేష్ (టీడీపీ వెంకి) కలిసి దుశ్శాలువతో సత్కరించి గౌతమబుద్ధుడి చిత్రపటాన్ని బహుకరించారు. స్థానిక సమస్యలపై విన్నవించారు.



## విద్యతోనే రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధి

### ఎంఎల్ఏ పులివర్తి నాని



రామచంద్రాపురం, మే 13 ప్రభాతవార్త:
విద్యతోనే రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధి సాధించగలదని ఎంఎల్ఏ పులివర్తి నాని అన్నారు. బుధవారం అనుప్పల్లిలోని మోడల్ ప్రాథమిక పాఠశాల భవన నిర్మాణానికి దాత రఘునాథరెడ్డి కుటుంబ సభ్యులతో కలసి భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆయనకు స్థానిక టిడిపి నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. వేదమంత్రోచ్చారణల నడుమ శాస్త్రోక్తంగా భూమి పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్య ఉన్నత శిఖరాలకు చేర్చగలదన్నారు. రాష్ట్రం, దేశం పురోగతి విద్యతోనే సాధ్యమన్నారు. ఐటి, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ప్రత్యేక ప్రణాళికలతో ముందుకు వెళుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు తిరుమల రెడ్డి, సింగిల్‌విండో అధ్యక్షుడు జనార్ధన్ చౌదరి, డిఈఈ పి.వి.ఎన్.కుమార్, ఇన్‌చార్జ్ ఎంపిడిఓ శ్రీనివాసులు, ఎంఈఓలు మార్కొండేయ నాయుడు, జయవేలు, మాజీ ఎంపిపి బింధుమాదవి, నాయకులు కొట్టే నరశింహారెడ్డి, రామిరెడ్డి, తాతిరెడ్డి వెంకటేష్ రెడ్డి, ఆరి లీలామోహన్, ఉమాపతి నాయుడు, రావిళ్ళ గిరి, లెక్కల సురేంద్ర నాయుడు, లెక్కల మహేష్ నాయుడు, సురేష్, ప్రకాష్ యాదవ్, మునిరత్నం నాయుడు, బొడ్డు మునిరాజ, బొడ్డు మధు రాయల్, లోశెట్టి రూప్‌సుందర్ రాయల్, దుర్గం దేవరాజులు రెడ్డి, బండి విజయ్‌కుమార్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## గుండె పోటుతో జూనియర్ లైన్‌మ్యాన్ మృతి



చంద్రగిరి, మే 13 ప్రభాతవార్త:
చంద్రగిరి రూరల్ సెక్షన్ ఏఈ వి.శ్రీనివాసులు పర్యవేక్షణలో జూనియర్ లైన్‌మ్యాన్‌గా విధులు నిర్వహిస్తున్న పి.రవీంద్రనాథ్ బుధవారం వేకువజామున గుండెపోటుకు గురై తుదిశ్వాస విడిచారు. 3 రోజుల డిపార్ట్‌మెంటల్ ట్రైనింగ్ కోసం నెల్లూరు శిక్షణా కేంద్రానికి వెళ్ళారు. విధి నిర్వహణలో అందరి మన్ననలు అందుకునే రవీంద్రనాథ్ ఆకస్మిక మరణం డిపార్ట్‌మెంట్‌లో అందరినీ దిగ్భ్రాంతికి గురిచేయగా, సర్వత్రా విషాధ ఛాయలు అలుముకున్నాయి. ఆయన మరణాన్ని జీర్ణించుకోలేని అధికారులు, సహచరులు, సిబ్బంది కన్నీటిపర్యంతమయ్యారు. మదనపల్లి సమీపంలోని ఉప్పరపల్లికి చెందిన రవీంద్రనాథ్ మృతదేహాన్ని అధికారులు, సిబ్బంది సందర్శనార్థం చంద్రగిరి సబ్ డివిజన్ కార్యాలయానికి తీసుకువచ్చారు. అధికారులు, సిబ్బంది నివాళులర్పించి అనంతరం మృతదేహాన్ని సొంతూరుకు తరలించారు. రవీంద్రనాధ్‌కు భార్య, ఇద్దరు కుమార్తెలు వున్నారు. సబ్‌డివిజన్ కార్యాలయంలో రిటైర్డ్ ఈఈ వాసురెడ్డి, ఏడిఈ శేషాద్రి రెడ్డి, ఏడిఈ హరిప్రసాద్ (పుత్తూరు), చంద్రగిరి టౌన్ ఏఈ నాగరాజు, ఇతర అధికారులు, సిబ్బంది పూలమాలలు వేసి నివాళులర్పించారు.

## ఈఏపీసెట్‌కు 94.98 శాతం హాజరు



తిరుపతి విద్య మే 13 ప్రభాత వార్త
జిల్లాలో నిర్వహిస్తున్న ఏపీ ఈఏపీసెట్2026 ప్రవేశ పరీక్షలు ప్రశాంతంగా కొనసాగుతున్నాయని కన్వీనర్ ఒక ప్రకటనలో తెలిపారు. బుధవారం రెండో రోజు నిర్వహించిన ఇంజనీరింగ్ ప్రవేశ పరీక్షకు విద్యార్థులు భారీగా హాజరయ్యారని వెల్లడించారు. జిల్లాలో ఏర్పాటు చేసిన ఐదు పరీక్షా కేంద్రాల్లో జరిగిన పరీక్షకు మొత్తం 94.98 శాతం మంది విద్యార్థులు హాజరైనట్లు తెలిపారు. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు నిర్వహించిన తొలి విడత పరీక్షకు 1331 మందికి గాను 1264 మంది విద్యార్థులు హాజరయ్యారు. అలాగే మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు జరిగిన రెండో విడత పరీక్షకు 853 మందికి గాను 810 మంది పరీక్ష రాశారు. గురువారం జరగనున్న పరీక్షలకు సుమారు 2100 మంది విద్యార్థులు హాజరవుతారని అధికారులు అంచనా వేస్తున్నారు. పరీక్షా కేంద్రాల్లో విద్యార్థులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేసినట్లు కన్వీనర్ తెలిపారు.

## నామమాత్రపు ధరలకు మొక్కలు అందించాలి

### కళ్యాణ వెంకన్న సన్నిధిలో "నర్సరీ గ్రోయర్స్"




చంద్రగిరి, మే 13 ప్రభాతవార్త:
ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీలను అందిపుచ్చుకుని ప్రజలకు నామమాత్రపు ధరలకు మొక్కలు అందించాలని సీనియర్ పాత్రికేయుడు డాక్టర్ యం.ఆర్.ఎస్.వర్మ అన్నారు. శ్రీకళ్యాణ వెంకటేశ్వర స్వామి వారి సన్నిధి శ్రీనివాస మంగాపుర ంలో బుధవారం ఆంధ్రప్రదేశ్ నర్సరీ గ్రోయర్స్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు గోపాలం రవీంద్ర అధ్యక్షతన రాష్ట్ర సర్వ సభ్య సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అసోసియేషన్‌లో ఐక్యత అత్యంత ముఖ్యమని అన్నారు. మానవ మనుగడలో మొక్కల ప్రాధాన్యతను వివరిస్తూ మనిషికి మొక్కలకు విడదీయరాని అనుబంధం వుందన్నారు. అదేవిధంగా సమావేశానికి హాజరైన పలువురు అసోసియేషన్ నాయకులు మాట్లాడుతూ నర్సరీ గ్రోయర్స్‌కు ప్రభుత్వం సాయం అందించాలని కోరారు. ముఖ్యంగా నీరు, విద్యుత్, అధిక ధరలు, మార్కెటింగ్ వంటి సమస్యలతో పాటు ప్రతికూల వాతావరణ పరిస్థితుల కారణంగా నష్టపోయే వారిని ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. అంతరించి పోతున్న అరుదైన ఔషధ మొక్కలను సంరక్షించి ప్రజలకు తక్కువ ధరలకు అందించాలని సూచించారు. నర్సరీలకు అవసరమైన సాంకేతిక పరిజ్ఞానాన్ని అసోసియేషన్ అందిస్తుందన్నారు. మార్కెట్‌లో నర్సరీ ఉత్పత్తులకు గల విక్రయ అవకాశాలను అందిపుచ్చుకోవాలని అన్నారు. ఆర్గానిక్ ఉత్పత్తులను విక్రయించడం ద్వారా ఆర్థికంగా సమృద్ధి సాధించవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ రాష్ట్ర నూతన అధ్యక్షుడుగా ఆకుల చలపతి రావు, ఉపాధ్యక్షులు సరిత, ప్రధాన కార్యదర్శి నరశింహారెడ్డి, సహాయ కార్యదర్శులు చాంతాటి రమేష్, బండి అన్న రవి, కోశాధికారి మన్నే శ్రీనివాసరావు, సమన్వయకర్త లక్ష్మీనారాయణ, పిఆర్‌ఓ రాజ్‌కుమార్, కార్యవర్గ సభ్యులు రంగస్వామి, కృష్ణమూర్తి, ఆకివీడు ప్రసాద్, ఆకుల మునిరత్నం, వి.ప్రసాద్, ఉమాను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## యూడబ్ల్యూఏ ఇండియా నుంచి భారీ స్కాలర్‌షిప్ కార్యక్రమం

తిరుపతి విద్య, మే 13 ప్రభాత వార్త
యూనివర్సిటీ ఆఫ్ వెస్టర్న్ ఆస్ట్రేలియా ఆధ్వర్యంలోని యూడబ్ల్యూఏ ఇండియా భారతీయ విద్యార్థుల కోసం ప్రత్యేక స్కాలర్‌షిప్ కార్యక్రమాన్ని ప్రకటించింది. విద్యా ప్రతిభ, ఆర్థిక అవసరం, నాయకత్వ లక్షణాల ఆధారంగా ఈ స్కాలర్‌షిప్‌లు అందించనున్నట్లు యాజమాన్యం తెలిపింది. ఈ సందర్భంగా వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ అమిత్ చక్మా మాట్లాడుతూ, ఆర్థిక ఇబ్బందులు విద్యార్థుల ఉన్నత విద్యకు అడ్డంకిగా మారకూడదనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించామని తెలిపారు. ముంబై, చెన్నై క్యాంపస్‌లలో స్టెమ్, బిజినెస్, టెక్నాలజీ రంగాల్లో అండర్‌గ్రాడ్యుయేట్, పోస్ట్‌గ్రాడ్యుయేట్ కోర్సులు అందుబాటులో ఉంటాయని వెల్లడించారు. విద్యార్థులు యూడబ్ల్యూఏ ఇండియా అధికారిక వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని సూచించారు.

# సూళ్ళూరుపేట డివిజన్

## స్వచ్ఛ ఆంధ్ర సంకల్పం...మట్టి పాలు!



తడ, మే 13 ప్రభాతవార్త : చెత్త ద్వారా సంపద సృష్టించడం చూసాం, తడి చెత్త పొడి చెత్త వేరుచేసి కుళ్ళిన వేద్దాలతో ఎరువులు తయారు చేయడం చూశాం, కానీ తడలో వినూతన పద్ధతిలో చెత్త ఎవరికీ కనబడకుండా గుంటలో జెసిపిల సహాయంతో కప్పి పెట్టేస్తున్నారు. అధికారులు తీరును ప్రజలు విసుగు చెందుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధితోపాటు పారిశుధ్యనికి పెద్దపీట వేస్తూ స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర స్వచ్ఛభారత్ అంటూ అనేక కార్యక్రమాలను శ్రీకారం చుట్టింది స్వచ్ఛ రథం ప్రతి గ్రామానికి వెళ్లి చెత్త స్వీకరించి వస్తు మార్పిడి విధానాన్ని ప్రవేశపెట్టింది. ప్రతి గ్రామానికి చెత్త సేకరణకు యంత్రాలు పంపిణీ తో పాటు గ్రీన్ అంబాసిడర్లను నియమించింది. ప్రతి ఇంటికి వెళ్లి చెత్తను సేకరించే విధంగా చర్యలు చేపడుతుంది. పారిశుద్యానికి ప్రభుత్వం ఇన్ని చర్యలు చేపడుతున్నా, సేకరించి చెత్త ద్వారా సంపద సృష్టించాలన్న ప్రభుత్వ విధానానికి అధికారుల నిరక్ష ్యంతో ప్రభుత్వ సంకల్పం మట్టి పాలవుతుంది. మున్సిపాలిటీలకు దీటుగా అభివృద్ధి చెందుతున్న తడ పట్టణం ముఖద్వారం డంపింగ్ యార్డ్‌తో దర్శనమిస్తుంది. ప్రభుత్వ కార్యాలయాలకు కూత వేటు దూరంలో అనధికారంగా ఏర్పాటు చేసిన డంపింగ్ యార్డ్ అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనం తడ, తడ కండ్రిగ, గ్రామాల నుండి సేకరించిన వ్యర్థాలను బయటకు కనబడకుండా గుట్టు చప్పుడు కాకుండా జెసిపిల సహాయంతో కాలువలో వేసి కప్పేస్తున్నారు. కరిపేటి కాలువ గట్టుపై ఏర్పాటు చేసిన డంపింగ్ యార్డ్ కరిపేటి కాలువను కబలిస్తుంది. గతంలో పక్షుల పండుగ సందర్భంగా జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్ తడకు వస్తున్న సందర్భంగా జెసిపిలతో చెత్తను కాలవలో వేసి కప్పి ఉంచారు. మరల మంగళవారం జెసిపిల సహాయంతో కాలువలో వేసి చెత్తను కప్పి ఉంచారు. కరిపేటి కాలువ ద్వారా వేల ఎకరాలకు సాగునీరు అందిస్తుందన్నారు. అదే విధంగా చుట్టుపక్కల గ్రామాల పశు సంపదకు ఈ కాలువ తాగు నీరుకు ఆధారం ఇంతటి ప్రాముఖ్యత కలిగిన కాలువలో ప్లాస్టిక్ వ్యర్థాలు కప్పి ఉంచడం వల్ల ప్రవహించే నీరు విషపూరితంగా మారి జంతువులు వ్యాధుల బారిన పడుతున్నాయి. వివిధ హోటల్ నుండి అనధికారంగా వ్యర్థాలు డంపింగ్ యార్డుకు తరలిస్తున్న వారిపై అధికారులు చర్యలు చేపట్టినట్టు ఎక్కడ నమోదు కాలేదని, గ్రామపంచాయతీలకు స్పెషల్ ఆఫీసర్లు నియమించినప్పటికీ చెత్త నిర్వహణ విధానంలో మార్పు ఎక్కడ కనబడుటలేదన్నారు. జిల్లా అధికారులు స్పందించి డంపింగ్ యార్డ్ సమస్యను పరిష్కరించాలని సేకరించిన చెత్తను రీసైక్లింగ్ చేయాలని ప్రజలు కోరుకుంటున్నారు.

## హరిహర హేచరీ అధినేతకు పరామర్శ



చిట్టమూరు, మే 13 ప్రభాతవార్త: ఇటీవల హైదరాబాదులో జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించిన యువ కథానాయకుడు కత్తి భరత్‌కాంత్‌కు చిట్టమూరు మండల తెదేపా కన్వీనర్ కిషోర్ నాయుడు ఘన నివాళులర్పించారు. హరిహర హేచరీ అధినేత కత్తి మోహన్‌రావు కుమారుడు రోడ్డు ప్రమాదంలో అకాల మరణం చెందిన విషయాన్ని తెలుసుకున్న కిషోర్ నాయుడు బుధవారం నెల్లూరులోని వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. మోహన్ రావు కుటుంబంతో సత్సంబంధాలు ఉన్న కిషోర్ నాయుడు దేవదేవుడు వారికి మనోధైర్యాన్ని ఇచ్చి వారు త్వరగా కుమారుడి మరణం అనే షాక్ నుండి తేరుకోవాలని ఆకాంక్షించారు.

## మంత్రి నిమ్మలను కలిసిన ఎమ్మెల్యే రామకృష్ణ



వెంకటగిరి, మే 13 ప్రభాతవార్త: నీటిపారుదలశాఖ మంత్రి నిమ్మల రామానాయుడు ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ కలిసి పలు సమస్యలను తెలిపారు. ఆల్తూరు పాడు రిజర్వాయర్ పనులకు టెండర్లు పిలవాలని కోరారు. కండలేరు డ్యామ్ అభివృద్ధిపై మంత్రి దృష్టికి ఎమ్మెల్యే తీసుకొని వెళ్లారు. ఇంకా పలు సమస్యలను చర్చించారు.

## శ్రీ పోలేసమ్మని దర్శించుకున్న ఎమ్మెల్యే



నాయుడుపేట, మే 13 ప్రభాతవార్త: జువ్వలపాలెం గ్రామ దేవత శ్రీ పోలేసమ్మ అమ్మవారిని సూళ్లూరుపేట నియోజకవర్గం శాసనసభ్యురాలు నెలవల విజయశ్రీ పార్థసారథి దంపతులు దర్శించుకున్నారు. బుధవారం జువ్వలపాలెం గ్రామంలో గ్రామ దేవత శ్రీపోలేసమ్మ అమ్మవారి జాతర మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే విజయశ్రీ పార్థసారథి దంపతులు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయ పూజారులు అమ్మవారికి పూజలు చేసి ఎమ్మెల్యే దంపతులను ఆశీర్వదించారు. వారి వెంట తెలుగుదేశం పార్టీ నాయకులు తిరుమూరు సుధాకర్ రెడ్డి, నాగిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, పలువురు నాయకులు,గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు

**- ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ**



వెంకటగిరి, మే 13 ప్రభాతవార్త: కార్పొరేటర్ పాఠశాలల కన్నా ప్రభుత్వ పాఠశాలలు మిన్నగా ఉన్నాయని ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ తెలిపారు. వెంకటగిరి పట్టణంలో నిర్వహించే బడి పిలుస్తోంది ర్యాలీని పచ్చ జెండా ఊపి ఎమ్మెల్యే ప్రారంభించారు. రాష్ట్ర విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ కృషి వల్ల పదో తరగతి పరీక్షల్లో విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించినట్లు తెలిపారు. కార్పొరేట్ పాఠశాలల్లో కన్నా ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయులు అర్హత ఉన్నవారు ఉన్నారని తెలిపారు. విద్యార్థుల కోసం మధ్యాహ్న భోజన పథకంలో కోడిగుడ్లతో పాటు పౌష్టికార ఆహారాన్ని అందిస్తున్నట్లు చెప్పారు. తల్లికి వందనం ద్వారా 15 వేల రూపాయలు ఇస్తున్నట్లు చెప్పారు. విద్యార్థుల తల్లిదండ్రులు పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని కోరారు. డీఈవో కెవిఎస్ కుమార్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా బడి పిలుస్తోంది ర్యాలీలు నిర్వహిస్తున్నామని తెలిపారు. విద్యార్థుల తల్లిదండ్రులు పిల్లలను ప్రభుత్వ పాఠశాలలోని చేర్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ ఛైర్మన్ విశ్వనాథం, ఎంపీపీ తనుజ రెడ్డి, మాజీ ఏఎంసీ ఛైర్మన్ రాజేశ్వరరావు, పట్టణ పార్టీ అధ్యక్షులు సత్యనారాయణ, మాజీ మున్సిపల్ వైస్ ఛైర్మన్ రాజేశ్వరరావు, ఎంఈఓ బాబయ్య, తాసిల్దార్ పి శిరీష, ఎంపీడీవో గుణశేఖర్ రెడ్డి, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## వాకాడులో స్వచ్ఛ పథం



వాకాడు, మే 13 ప్రభాతవార్త: ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతి బుధవారం నిర్వహించే స్వచ్ఛ పథం కార్యక్రమంలో భాగంగా రహదారుల పరిసరాలను శుభ్రపరచడం ప్రధాన ధ్యేయంగా బుధవారం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వాకాడు పంచాయతీలోని వాకాడు మెయిన్ బజార్ నుండి అశోక్ పిల్లర్, చర్చ్ కాంపౌండ్ వరకు సుమారు 2కిలో మీటర్ల మేర ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రజలకు పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రజల్లో స్వచ్ఛతపై చైతన్యం పెంపొందించడమే లక్ష్యం అన్నారు. ఈ కార్యక్రమంలో వాకాడు పంచాయతీ స్పెషల్ ఆఫీసర్ ఎంపీడీవో ఎం. సాయి ప్రసాద్, నెల్లిపూడి పంచాయతీ స్పెషల్ ఆఫీసర్ సి.హెచ్. శ్రీనివాసులు, డిప్యూటీ ఎంపీడీవో (పంచాయతీ) దేవదానం, వాకాడు2 గ్రామ పంచాయతీ కార్యదర్శి, పారిశుద్ధ్య సిబ్బంది పాల్గొన్నారు.

## స్థల వివాదంపై మున్సిపల్ అధికారుల విచారణ



వెంకటగిరి, మే 13 ప్రభాతవార్త : పట్టణంలోని అమ్మవారిపేట చెరువు పక్కన ఉన్న స్థల వివాదంపై బిల్డింగ్ ఇన్స్పెక్టర్ సాయి లీల, సిబ్బంది విచారణ జరిపారు. సుబ్బారెడ్డి అనే వ్యక్తి రేకుల షెడ్ చేసుకొని నివాసం ఉంటున్నాడు. అయితే ఈ స్థలం తనకు సంబంధించిందని బలస కుమార్ మున్సిపల్ అధికారులకు ఫిర్యాదు చేశారు. ఈ విషయమై మున్సిపల్ అధికారులు విచారణ జరిపారు. తనకు సంబంధించిన రేకుల షెడ్డును జెసిబి ద్వారా తొలగించేందుకు ప్రయత్నించారని విమర్శించారు. ఈ స్థలం తనకు సంబంధించిందని సుబ్బారెడ్డి తెలిపారు. గత కొన్ని సంవత్సరాల నుండి ఇక్కడ తాను ఉంటున్నానని తెలిపారు. తనకు న్యాయం చేయాలని కోరారు.

## మహానాడును విజయవంతం చేద్దాం : ఎమ్మెల్యే నెలవల



సూళ్లూరుపేట, మే 13 ప్రభాతవార్త: నెల్లూరు జిల్లా కేంద్రంగా మే 27, 28, 29 తేదీల్లో నిర్వహించనున్న తెలుగుదేశం పార్టీ మహానాడును విజయవంతం చేసేందుకు ప్రతి ఒక్కరూ సమైక్యంగా పనిచేద్దామని స్థానిక ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ కోరారు. నెల్లూరులో ప్రప్రథంగా నిర్వహిస్తున్న పార్టీ మహానాడు ను విజయవంతం చేసేందుకు తిరుపతి, నెల్లూరు జిల్లాలకు చెందిన ఎమ్మెల్యేలు ముఖ్య నాయకులతో బుధవారం మహానాడువేదిక వద్ద సమీక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దిశా నిర్దేశంతో యువ నాయకుడు నారా లోకేష్ పర్యవేక్షణలో జరుగుతున్న మహానాడు పార్టీ పండుగను విజయవంతం చేసేందుకు ప్రణాళికలు రూపొందించడం జరిగిందన్నారు. సుళ్లూరుపేట నియోజకవర్గంలో నుంచి పార్టీ నేతలు,పసుపు దళం మహానాడు భారీగా తరలిరావాలని విజ్ఞప్తి చేశారు. పార్టీఅధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, రాష్ట్ర మంత్రులు ఆనం రామనారాయణరెడ్డి, పొంగూరు నారాయణ, ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, ఎమ్మెల్యేలు వేమిరెడ్డి ప్రశాంత్ రెడ్డి, సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, పాశం సునీల్ కుమార్, పులివర్తి నాని, ఎమ్మెల్సీలు బీద రవిచంద్ర, కావలి గ్రీష్మ, రాష్ట్ర వక్ఫ్ బోర్డ్ ఛైర్మన్ అబ్దుల్ అజీజ్ తదితరులతో చర్చించి మహానాడును విజయవంతం చేసే దిశగా చర్యలు ప్రారంభించినట్లు ఎమ్మెల్యేనెలవల విజయశ్రీ తెలిపారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య



తడ,మే 13 ప్రభాతవార్త : ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యా విధానం అమలు అవుతుందని తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించి పిల్లల భవిష్యత్తుకు బంగారు బాటలు వేయాలని మండల విద్యాశాఖ అధికారి వేములు, చిన్నమాంబట్టు హైస్కూల్ ప్రధానోపాధ్యాయురాలు పణీ వేణి విద్యార్థుల తల్లిదండ్రులకు సూచించారు. బుధవారం చిన్న మాంబట్టు దళితవాడ, గిరిజన కాలనీలో బడి పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నూతన విద్యా విధానాన్ని ప్రవేశపెట్టి విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తూ వసతులు కల్పిస్తుందని ప్రభుత్వం అందిస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకుని ప్రభుత్వ పాఠశాలల్లో చేరాలని కోరారు. అదేవిధంగా ఒకటవ తరగతి విద్యార్థులు ముగ్గురిని, ఆరవ తరగతిలో ఒకరిని ఎనోల్డ్ చేయించడం జరిగింది ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం అనిల్ కుమార్, సిఆర్పిలు గోపీనాథ్, మునీష్, మునుస్వామి బాలరాజు పాల్గొన్నారు.

## నేడు మండలంలో బడి పిలుస్తోంది ర్యాలీ

బాలాయపల్లి, మే 13 ప్రభాతవార్త : మండల కేంద్రమైన బాలాయపల్లికి ఈనెల 14వ తేదీ బడి పిలుస్తోంది ప్రచార రథం వస్తుందని ఎంఈఓ నాగేశ్వరరావు తెలిపారు. విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని బడి పిలుస్తోంది ప్రచార రథం కార్యక్రమం లో ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ, ప్రజా ప్రతినిధులు అధికారులు పాల్గొంటారు అని వివరించారు. జడ్పీ ఉన్నత పాఠశాలలో 500 మార్కులు సాధించిన 27 మంది విద్యార్థులకు మెమెంటులో సన్మాన కార్యక్రమం, సర్టిఫికెట్లు ఎమ్మెల్యే జిల్లా విద్యాశాఖ అధికారి కెవిఎస్ కుమార్, ఎంపీపీ భాస్కర్ రెడ్డి చేతుల మీదుగా పంపిణీ చేస్తారు అని తెలిపారు.

## భక్తి శ్రద్ధలతో ఎంఎం పుత్తూరు జాతర



శ్రీకాళహస్తిరూరల్,మే 13 ప్రభాతవార్త: శ్రీకాళహస్తి పొలిమేరల్లోని ఎంఎం పుత్తూరు గ్రామంలో గంగమ్మ జాతరను వైభంగా నిర్వహించారు. పట్టణ పొలిమేరల్లో వెలసిన గంగమ్మ జాతరను గ్రామానికి చెందిన యువకులు కన్నుల పండువగా నిర్వహించారు. మంగళవారం రాత్రి అమ్మవారిని ముస్తాబు చేసారు. ఉదయం స్థావరం వద్ద అమ్మవారిని ప్రతిష్టించి పూజలు జరిపారు. అలంకారం వచ్చిన ప్రతి భక్తుని ఆకట్టుకుంది. ఉదయం నుంచి చుట్టుపక్కల గ్రామాలకు చెందిన మహిళా భక్తులు మొక్కులు తీర్చుకున్నారు. అలాగే అంబరి ప్రసాదాన్ని వితరణ గావించారు. సాయంత్రం అమ్మవారిని నిమజ్జనానికి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూధనరెడ్డి అమ్మవారిని దర్శించి మొక్కులు తీర్చుకున్నాడు.

## భక్తులకు వేగవంతంగా శ్రీవారి దర్శనం

### ఐసిసిసి తో మెరుగైన సేవలు

తిరుమల,మే 9ప్రభాతవార్తప్రతినిధి: తిరుమలకు వస్తున్న భక్తులకు వీలైనంత త్వరగా స్వామివారి దర్శనం చేయించేలా టిటిడి అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. సమర్థవంతంగా క్యూ లైన్ల నిర్వహణ, డిజిటల్ మానిటరింగ్‌తో రద్దీ భారీగా ఉన్నా భక్తులకు సౌకర్యవంతమైన దర్శనం కల్పించేలా కమాండ్ కంట్రోల్ కేంద్రం నుండి నిరంతరం పర్యవేక్షిస్తున్నారు. భక్తులకు ఇబ్బంది తలెత్తకుండా నారాయణగిరి షెడ్ల నుండి క్యూలైన్లు బయటకు రాకుండా సమగ్ర చర్యలు, వేసవి సెలవుల నేపథ్యంలో తిరుమలలో భక్తుల రద్దీ భారీగా పెరుగుతున్నప్పటికీ టిటిడి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తూ భక్తులకు వేగవంతమైన, సౌకర్యవంతమైన దర్శనం కల్పించేందుకు సమర్థవంతమైన చర్యలు చేపడుతోంది. వందల సంఖ్యలో ఏర్పాటు చేసిన సిసి కెమెరాల ద్వారా భక్తుల కదలికలు, రద్దీ తీవ్రత, క్యూ లైన్ల ప్రవాహం వంటి అంశాలను ఎప్పటికప్పుడు విశ్లేషిస్తూ తక్షణ నిర్ణయాలు తీసుకుంటున్నారు. గత మూడేళ్లలో వేసవి రద్దీ దర్శనాల వివరాలు, 2024 మార్చి: 21.10 లక్షలు, ఏప్రిల్: 20.17 లక్షలు, మే: 20.73 లక్షలు, 2025 మార్చి: 21.31 లక్షలు, ఏప్రిల్: 20.73 లక్షలు, మే: 22.60 లక్షలు, 2026 మార్చి: 22.28 లక్షలు, ఏప్రిల్: 21.65 లక్షలు, మే: 9.27 లక్షలు (12వ తేది వరకు) భక్తులకు దర్శనం చేయించారు.

## బిజెపి రాష్ట్ర సంఘటన మంత్రి మధుకర్‌కు సత్కారం



తిరుపతి,మే 13ప్రభాతవార్త: భారతీయ జనతా పార్టీ పశ్చిమ బెంగాల్‌లో బలపడేందుకు ఆరు నెలలపాటు అక్కడే ఉండి పార్టీ విజయానికి విశేషంగా కృషి చేసిన బీజేపీ ఆంధ్రప్రదేశ్ సంఘ టన మంత్రి మధుకర్‌కు తిరుపతిలో పార్టీ నాయకులు ఘన స్వాగతం పలికారు. తిరుపతిలో జిల్లా బిజెపి కార్యాలయానికి విచ్చేసిన మధుకర్‌ను పార్టీ శ్రేణులు పూలమాలలు వేసి సత్కరించగా, కార్యకర్తలు భారీ ఉత్సాహంతో స్వాగతం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన పశ్చిమ బెంగాల్ ఎన్నికల అనుభవాలు, పార్టీ బలోపేతానికి చేపట్టిన కార్యక్రమాలపై నాయకులతో ప్రత్యేకంగా చర్చించారు. పశ్చిమ బెంగాల్‌లో దాదాపు 70 నియోజక వర్గాల్లో విస్తృతంగా పర్యటించి, కేంద్రంలోని ప్రధాని నరేంద్ర మోదీ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలను ప్రజలకు క్షేత్రస్థాయిలో వివరించినట్లు మధుకర్ తెలిపారు. పార్టీని గ్రామస్థాయి నుంచి మరింత బలోపేతం చేసి రానున్న రోజుల్లో సంపూర్ణ మెజారిటీతో బీజేపీ జెండా ఎగరవేయాలని పార్టీ నాయకులు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు కోలా ఆనంద్, ప్రధాన కార్యదర్శి నాగోతు రమేష్ నాయుడు, బిజెపి రాష్ట్ర మాజీ కార్యవర్గ సభ్యుడు గుండాల గోపీనాథ్‌రెడ్డి, బిజెపి నాయకులు చంద్రారెడ్డి, సుబ్రహ్మణ్యం, వెంకట ముని, భాస్కర్, విశ్వనాథ్, లోక ప్రభాకర్ నాయుడు, డాక్టర్ నరేష్, తొండమనాటి సుబ్రహ్మణ్యం రెడ్డి, మల్లారపు రవి ప్రసాద్, తేజోవతి,ప్రశాంతి తదితరులు పాల్గొన్నారు.

## అర్ధగిరిలో ఘనంగా వసంతోత్సవం

తవణంపల్లి, మే 13 ప్రభాతవార్త: ప్రముఖ పుణ్యక్షేత్రం అయిన అర్ధగిరి శ్రీవీరాంజనేయస్వామి దేవస్థానంలో జరుగుతున్న హనుమాన్ జయంతి వేడుకల్లో భాగంగా చివరి రోజు బుధవారం వసంతోత్సవం అత్యంత ఘనంగా నిర్వహించారు. దేవస్థానంలో ఈ నెల 11వ తేదీ నుండి హనుమాన్ జయంతి వేడుకలు జరుగుతున్న విషయం విదితమే. ఈ మేరకు బుధవారం వసంతోత్సవం నిర్వహించారు. ఈ మేరకు ఉదయం ఆలయంలో స్వామి వారి మూల విరాట్‌కు ప్రత్యేక అభిషేకాలు నిర్వహించి దూప దీప నైవేధ్యాలు సమర్పించి భక్తులకు దర్శనం కల్పించారు. అలాగే సీతా సమేత శ్రీరామ, లక్ష్మణ, ఆంజనేయస్వామి ఉత్సవమూర్తులను మండపంలో వుంచి అలంకరించి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ప్రత్యేక పల్లకిపై వుంచి సంజీవరాయని పుష్కరిణి చుట్టూ ప్రదిక్షణలు చేయించారు. ఈ సందర్భంగా ఆలయ అధికారులు, అర్చకులు, సిబ్బంది కోలాహలంగా వసంతోత్సవం కార్యక్రమంను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఛైర్మన్ ఎ.రఘుపతి, ఎట మునిశేఖర్, పాలకమండలి సభ్యులు, అర్చకులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## సదవాలమ్మకు...సురుటుపల్లి దేవస్థానం సారె సమర్పణ



సత్యవేడు గంగమ్మకు సారె సమర్పిస్తున్న సురుటుపల్లి ఆలయ ధర్మకర్తలు

సత్యవేడు, మే 13 ప్రభాతవార్త: సత్యవేడు గంగమ్మకు నాగలాపురం మండలం సురుటుపల్లి దేవస్థానం సారె సమర్పించారు. గంగజాతరను పురస్కరించుకుని బుధవారం సురుటుపల్లి ఆలయ ధర్మకర్తల మండల ఛైర్మన్ పద్మనాభరాజు ఆధ్వర్యంలో కార్య నిర్వహణాధికారిణి లత పర్యవేక్షణలో పలువురు సభ్యులతో కలసి పట్టు వస్త్రాలు, సారె అమ్మవారికి సమర్పించారు. ఈ నేపథ్యంలో తొలుత సురుటుపల్లి ఆలయ ప్రధాన అర్చకుడు కార్తీకేశన్, ఆలయ అధికారులు, ధర్మకర్తల మండలి సభ్యులు సత్యవేడు శ్రీవెంకటేశ్వర స్వామి ఆలయం వద్దకు చేరుకున్నారు. ఆలయంలో గంగమ్మకు సమర్పించే పట్టు వస్త్రాలు, సారెగా పసుపు, కుంకుమ గాజులు, పసుపు ధారాలు, వివిధ రకాల పండ్లు, పూలమాల, లడ్డు, ప్రసాదాలను స్వామివారి ముందు నుంచి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గంగమ్మ ఉత్సవ కమిటీ సభ్యులు అడ్వకేట్ గోపినాథ్, ప్రసాద్‌రెడ్డి, రాజేష్‌రెడ్డి, గోపిశెట్టి, విజయనాయుడు, దిలీప్, మురళి(చికెన్ చిన్న) తదితరులతో కలసి మంగళ వాయిద్యాలు, బాణసంచాల నడుమ పట్టు వస్త్రాలు, సారెతో ఆలయ ధర్మకర్తల మండలి ఛైర్మన్ పద్మనాభరాజు వెంకటేశ్వర స్వామి దేవాలయం నుంచి గంగమిట్ట వద్దకు చేరుకున్నారు. అక్కడ ఉత్సవ కమిటీ సభ్యులకు పట్టు వస్త్రాలు, సారె సమర్పించారు.

ఈక్రమంలో ఆలయ ఛైర్మన్ పద్మనాభ రాజు, సభ్యులను ఉత్సవ కమిటీ సభ్యులు సన్మానించారు. సత్యవేడు గంగజాతరకు ప్రత్యేక గుర్తింపు ఉంది. ప్రతి ఏడాది సురుటుపల్లి దేవస్థానం సత్యవేడు గంగజాతరకు అమ్మవారికి పట్టు వస్త్రాలు, సారె సమర్పించడం గత మూడేళ్లుగా ఆనవాయితీగా వస్తుంది. ఈ కార్యక్రమంలో పాలకమండలి సభ్యులు హంస, రుద్రయ్య, శ్రీనివాసులు, కృష్ణయ్య, దేవి, ధనశేఖర్, కవిత, చంద్ర, శేఖర్,నాగభూషణమ్మ, మస్తాన్, ఆలయ సిబ్బంది, గ్రామ పెద్దలు, భక్తులు పాల్గొన్నారు.

## హమ్మయ్య... అండర్ బ్రిడ్జిని ప్రారంభించారు!



రేణిగుంట మే 12 ప్రభాతవార్త: శ్రీకాళహస్తి తిరుపతి మార్గంలోని రేణిగుంట ముఖద్వారం వద్ద రైల్వే అండర్ బ్రిడ్జిని గురువారం మరమ్మత్తులు పూర్తిచేసి రాకపోకలను పునరుద్ధరించారు. ప్రజలు హమ్మయ్య అంటూ ఊపిరి పీల్చుకున్నారు. గత నెల 13వ తేదీ మరమ్మతుల దృష్ట్యా రైల్వే అండర్ బ్రిడ్జిని మూసివేసిన విషయం అందరికీ తెలిసిందే. అప్పటినుంచి ప్రజలు రాకపోకలకు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారు. వైసిపి వామపక్ష నేతలు గ్రామ ప్రజలు తాత్కాలికంగా ఏర్పాటుచేసిన మార్గంలో రాకపోకలు సాగించారు. మరి కొంతమంది గంటలకు కొద్ది ట్రాఫిక్ లో చిక్కుకొని సంత గేటు మీదుగా ప్రయాణించారు. ఇంకొంతమంది జాతీయ రహదారిపై వార్త క్రాస్ నుండి రేణిగుంటకు చేరుకున్నారు. మరి కొంతమంది అన్నాస్వామి పల్లి మార్గాన్ని ఎంచుకున్నారు. ప్రజల పడుతున్న ఇబ్బందులను స్థానిక టిడిపి నేతలు ఎమ్మెల్యే బొజ్జల సుధీర్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన ఆయన అధికారులను పనులు వేగవంతంగా పూర్తి చేయాల్సిందిగా ఆదేశించారు. రేణిగుంట తాహసిల్దార్ శ్యాంప్రసాద్, మండల అభివృద్ధి అధికారి రవిచంద్ర, అర్బన్ సీఐ జయచంద్ర,మండల టిడిపి అధ్యక్షుడు ముని చంద్రారెడ్డి, రేణిగుంట పట్టణ టిడిపి అధ్యక్షుడు మహబూబ్ బాషా, రేణిగుంట క్లస్టర్ ఇన్చార్జి డి.పుష్పనాదం, మైనార్టీ నాయకులు నవాబు మండల టిడిపి ఉపాధ్యక్షుడు సూరిరాయల్, పార్టీ సీనియర్ నాయకులు కన్నన్‌రెడ్డి, యువ నేత విద్యాసాగర్ తదితరులు పనులను పర్యవేక్షి స్తూ వచ్చారు. ఎట్టకేలకు రైల్వే అధికారులు యుద్ధ ప్రాతిపదికన కాంట్రాక్టర్ ద్వారా అనుకున్న సమయానికి మరమ్మతు పనులను పూర్తి చేయించారు. గురువారం యధాతథంగా రాకపోకలు పునరుద్ధరింపబడ్డాయి. ఈ సందర్భంగా రేణిగుంట క్లస్టర్ ఇంచార్జ్ డి.పుష్పనాదం పనులు వేగవంతంగా పూర్తి కావడానికి సహకరించిన అధికారులను, పార్టీ నేతలను పార్టీ నాయకుడు విశ్వనాథ్ యాదవ్ సమక్షంలో శాలువలు సత్కరించారు. బ్రిడ్జి మరమ్మత్తు పనులు అనుకున్న సమయానికి పూర్తి కావడంతో రేణిగుంట ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## టిడ్కో లబ్దిదారులందరికి కట్టిన డబ్బులు చెల్లింపు



తిరుపతి,మే 13ప్రభాతవార్త: తిరుపతి నగరంలో 2018-19 సంవత్సరంలో టిడ్కో హౌసింగ్ లబ్ధిదారులకు రీఫండ్ చెక్కులను ఎమ్మెల్యే శ్రీనివాసులు, నగరపాలక సంస్థ ఇంచార్జి కమిషనర్ శారదా దేవి పంపిణీ చేశారు. బుధవారం నగరపాలక సంస్థ కార్యాలయంలో చెక్కుల పంపిణీ కార్యక్రమం జరిగింది. గతంలో టిడ్కో డబుల్ బెడ్ రూమ్ హౌసింగ్ కోసం 2,472 మంది లబ్ధిదారుల నుండి దాదాపు ఐదుకోట్ల రూపాయలను లబ్ధిదారుల వాటా కింద కట్టించుకోవడం జరిగిందని తెలిపారు. లబ్ధిదారులకు రిఫండ్ చెల్లించాలని గత అసెంబ్లీ సమావేశాల్లో తాను మాట్లాడి ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్ళినట్లు ఆయన చెప్పారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లబ్దిదారుల ఇబ్బంది చూసి రీఫండ్ కు అంగీకరించారని ఆయన తెలిపారు. లబ్దిదారులకు రీఫండ్ ఇవ్వడంతోపాటు సెంటు భూమి కూడా ఎన్డీఏ కూటమి ప్రభుత్వం కేటాయించిందని ఆయన చెప్పారు. ఇంచార్జి కమిషనర్ శారదదేవి మాట్లాడుతూ 2,472 మంది లబ్దిదారులకు డబుల్ పేమెంట్స్ పోను 1,890 మంది తేలారని చెప్పారు. వీరిలో ఇరవై మంది ఆధార్ కార్డులు సరిపోలేదని ఆమె తెలిపారు. ప్రస్తుతం లబ్దిదారుల డాక్యుమెంట్ వెరిఫికేషన్ జరుగుతున్నదని ఆమె తెలిపారు. డాక్యుమెంటేషన్ పూర్తయిన వెంటనే మూడు ఫేజ్ లలోని లబ్దిదారులందరికి ఆన్ లైన్ ద్వారా నేరుగా బ్యాంక్ ఖాతాల్లో రిఫండ్ మొత్తాన్ని జమ చేస్తామని ఆమె చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ, డిప్యూటీ కమిషనర్ అమరయ్య, రెవిన్యూ ఆఫీసర్ సేతు మాధవ్, సూపరింటెండెంట్ రాజశేఖర్, మునిరత్నంరెడ్డి, హౌసింగ్ స్పెషలిస్ట్ డాక్టర్ కాటమరాజు, శ్రావణి, ఎన్డీఏ కూటమి నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

## మద్యం మత్తులో ... జూనియర్ అసిస్టెంట్ హల్‌చల్



నాగలాపురం, మే 13 ప్రభాతవార్త: నాగలాపురం మండల తహసీల్దార్ కార్యాలయంలో పని చేస్తున్న ఓ జూనియర్ అసిస్టెంట్ మునిరాజు ఉదయం 11 గంటలకు మద్యం మత్తులో విధులకు హాజరై దురుసుగా ప్రవర్తించిన ఘటన కలకలం రేపింది. కార్యాలయానికి వివిధ పనుల నిమిత్తం వచ్చిన ప్రజలతో అసభ్యంగా మాట్లాడడం, సరైన స్పందన ఇవ్వకపోవడంతో బాధితులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతో కొందరు అర్జీదారులు వెంటనే 100కు ఫోన్ చేసి పోలీసులకు ఫిర్యాదు చేశారు. సమాచారం అందుకున్న పోలీసులు తహసీల్దార్ కార్యాలయానికి చేరుకుని సంబంధిత ఉద్యోగిని డ్రింక్ అండ్ డ్రైవ్ యంత్రంతో పరీక్షించారు. పరీక్షల్లో అతను మద్యం సేవించినట్లు నిర్ధారణ కావడంతో పోలీసులు సంబంధిత నివేదికను తహసీల్దార్‌కు సమర్పించారు. ఈ ఘటనపై స్పందించిన తహసీల్దార్ మాట్లాడుతూ ప్రభుత్వ కార్యాలయంలో ప్రజలకు ఇబ్బందులు కలిగించే విధంగా ప్రవర్తించడం సహించబోమని తెలిపారు. ఘటనపై పూర్తి స్థాయిలో విచారణ జరిపి తగిన చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. ఈ ఘటనతో కార్యాలయానికి వచ్చిన ప్రజలు కొంతసేపు ఆందోళన వ్యక్తం చేశారు.

# తిరుపతి డివిజన్

## భూ ఆక్రమణలపై తిరుపతి ప్రజలకు కూటమి ప్రభుత్వం అండ

### - ఇంచార్జ్ సుగుణమ్మ

తిరుపతి,మే 13ప్రభాతవార్త:
తిరుపతి నగరంలోని పలు ప్రాంతాల్లో జరుగుతున్న భూ ఆక్రమణలపై టిడిపి తిరుపతి ఇంచార్జ్ సుగుణమ్మ క్షేత్రస్థాయిలో వేగంగా స్పందించారు. బాధితులకు అండగా నిలిచి, అక్రమార్కులపై పోరాటానికి ఆమె నేరుగా రంగంలోకి దిగారు.అక్రమ భూ ఆక్రమణలకు వ్యతిరేకంగా ధైర్యంగా ముందుకు వచ్చి, స్థానిక ప్రజల ఆస్తులను కాపాడేందుకు ఆమె తీసుకుంటున్న చర్యలపై స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్రంలో ప్రజా రక్షణే ధ్యేయంగా పనిచేస్తున్న కూటమి ప్రభుత్వం, ఇలాంటి అక్రమాలపై ఉక్కుపాదం మోపుతుందని , బాధితులకు ఎల్లప్పుడూ అండగా ఉంటుందని ఈ సందర్భంగా స్పష్టమైంది.



## తాతయ్యగుంట గంగమ్మ జాతర విజయవంతం

### -రాయలసీమ రంగస్థలి హర్షం



తిరుపతి, మే 13 ప్రభాతవార్త::
గ్రామ దేవత తాతయ్యగుంట గంగమ్మ జాతరను ఈ ఏడాది అత్యంత అంగరంగ వైభవంగా, భక్తిశ్రద్ధల మధ్య విజయవంతంగా నిర్వహించడంతో రాయలసీమ రంగస్థలి ఛైర్మన్ గుండాల గోపీనాథరెడ్డి హర్షం వ్యక్తం చేశారు. చివరగా బుధవారం ఉదయం ఆయన తన అనుచరులతో కలసి గంగమ్మను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు ప్రసాదాలు అందించారు. ఈ కార్యక్రమంలో రాయలసీమ రంగస్థలం ఛైర్మన్ గుండాల గోపీనాథ్ రెడ్డి, రంగస్థలం సభ్యులు తొండము నాటి సుబ్రహ్మణ్యం రెడ్డి కన్నప్ప గారి కేశవులు తదితరులు పాల్గొన్నారు.

## గిడుగు రుద్రరాజుకి స్వాగతం పలికిన గౌడపేరు చిట్టిబాబు



తిరుపతి,మే 13ప్రభాతవార్త:
మాజీ ఎమ్మెల్సీ,సిడబ్ల్యుసి సభ్యుడు గిడుగు రుద్రరాజు తిరుపతి పర్యటనకు రాకతో తిరుపతి విమానాశ్రయంలో తిరుపతి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు గౌడపేరు చిట్టిబాబు ఘన స్వాగతం పలికారు. ఆయ నతో బాటు కాంగ్రెస్ నేతలు యార్లపల్లి గోపి మాజీ తిరుపతి నగర కాంగ్రెస్ అధ్యక్షులు చిత్తూరు శివ శంకర్ రవణ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీనివాస యాదవ్‌కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన టీడీపీ నాయకులు

కేవీబీ పురం, మే 13 ప్రభాతవార్త:
జన్మదిన సందర్భంగా శ్రీవారి దర్శనానికి విచ్చేసిన తెలుగుదేశం పార్టీ, రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస యాదవ్‌కు కేవీబీ పురం మండల నాయకులు ఘనంగా జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. తిరుపతి విమానాశ్రయంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు మునస్వామి యాదవ్ ఆధ్వర్యంలో నాయకులు శ్రీనివాసయాదవ్‌ను కలిసి పుష్పగుచ్చాలు అందజేసి జన్మదిన అభినందనలు తెలియజేశారు. అనంతరం శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం వారి ప్రసాదాలు సమర్పించి ప్రత్యేకంగా సన్మానించారు. కార్యక్రమంలో తిమ్మసముద్రం సర్పంచ్ దొరబాబునాయుడు, మండల యువత అధ్యక్షుడు వాసునాయుడు, పాలేగర్ సంఘ అధ్యక్షుడు వెంకటకృష్ణయ్య, ముకుంద యాదవ్ తదితరులు ఉన్నారు.

## రంగయ్యగుంట ప్రజలకు బస్సు సౌకర్యం కల్పించండి

కేవీబీ పురం, మే 13 ప్రభాతవార్త:
కేవీబీ పురం మండలంలోని అంజూరు పాళెం, సూరమళ్ల, ఆదరం, కల్లూరు, బక్కపోతుల గుంట, కాలంగి, అనుమయ కండ్రిగ, బ్రాహ్మణపల్లి తదితర గ్రామాలకు వయా రంగయ్యగుంట మీదుగా రాజుల కండ్రిగ మీదుగాకేవీబీ పురం మండల కేంద్రానికి ఆర్టీసీ బస్సు సౌకర్యం ఏర్పాటు చేయాలని బుధవారం ఆ పంచాయతీ ప్రజలు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రంగయ్యగుంట వరకు బస్సు వస్తుందని రంగయ్యగుంట నుంచి రాజుల కండ్రిగ వరకు తారు రోడ్డు ఉన్నా కూడా ఆర్టీసీ అధికారులు బస్సు నడపకపోవడం సోచనీయమని స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి ఇప్పటి వరకు డైరెక్టర్‌గా బస్సు లేకపోవడం మాకు చాలా ఇబ్బందికరంగా ఉందని వాపోయారు. పలు మార్లు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లినా దీనిపై ప్రయోజనం కనిపించడం లేదని, ఈ సమస్యను పరిష్కరించకపోతే ఆర్టీసీ డిపోల వద్ద ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని వారు డిమాండ్ చేశారు. సుదర్శన్‌నాయుడు, బ్రాహ్మణపల్లి విజయకుమార్ నాయుడు, ఉత్సవ రెడ్డి, దూడల మాధవరెడ్డి, రాజారెడ్డి, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, మహిళలు పాల్గొన్నారు.

## శ్రీహరిపురంలో బడి పిలుస్తోంది



విజయపురం, మే 13 ప్రభాతవార్త:
మండలంలోని శ్రీహరిపురం ఆదర్శ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వెంకమరాజు ఆధ్వర్యంలో బుధవారం బడి పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను చేర్పించాలని బడిఈడు పిల్లల ఇళ్ళవద్దకు వెళ్లి తల్లిదండ్రులను కోరారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు పాఠ్య పుస్తకాలు, పౌష్టికాహారం, సర్వేపల్లి రాధాకృష్ణ, విద్యా మిత్ర కిట్టులు అందజేస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు సురలక్ష్మి, సురేష్, సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

## ఉన్నతమైన లక్ష్యాలతో ఉపాధి అవకాశాలు మెరుగుపరచుకోవాలి




విజయపురం, మే 13 ప్రభాతవార్త:
విద్యార్థులు ఉన్నతమైన లక్ష్యాలతో ఉపాధి అవకాశాలు మెరుగుపరచుకోవాలని సెట్విన్ సీఈవో డాక్టర్ యశ్వంత్ స్పష్టం చేశారు. బుధవారం సెట్విన్‌శాఖ ఆధ్వర్యంలో విజయపురం ప్రభుత్వ ఐటీఐ కళాశాల విద్యార్థులకు వ్యక్తిత్వ వికాసం, డ్రగ్స్ వల్ల ఏర్పడే అనర్థాలను గురించి వివరించారు. ఐటీఐ విద్యను అభ్యసించే విద్యార్థులకు నైపుణ్యతతో పాటు ఉన్నత లక్ష్యాలు చాలా అవసరమన్నారు. వృత్తి పట్ల అంకితభావం కలిగి ఉండాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు యువత సంక్షేమం కోసం పలు కార్యక్రమాలు చేపడుతున్నాయని వీటిని సక్రమంగా వినియోగించుకోవాల్సి న అవసరం ఉందన్నారు. దేశాభివృద్ధికి వెన్నుముక లాంటి యువత మంచి అలవాట్లతో ఉత్తమ పౌరులుగా తోడ్పాటు అందించాల్సి న బాధ్యత ఉందన్నారు. డ్రగ్స్ గంజాయి వంటి వాటి బారిన పడకుండా మంచి లక్షణాలతో ఆరోగ్యకరమైన జీవనాన్ని కొనసాగించాలన్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ భైరవుడు, సీనియర్ ఫ్యాకల్టీలు నాథముని, సుధాకర్‌రెడ్డిలు, విద్యార్థులకు పలు అంశాల పట్ల అవగాహన కల్పించారు.

## నేడు కుప్పంలో కేంద్ర బృందం పర్యటన

కుప్పం, మే 13 ప్రభాతవార్త
కుప్పం మండలం నాయనూరు గ్రామపంచాయతీలో గురువారం కేంద్ర బృందం పర్యటించనుంది .ఇటీవలే కుప్పం బ్లాక్ దేశస్థాయిలో మూడవ ర్యాంకు సాధించి నానా బాయ్ దేశ్ ముఖ్ జాతీయ అవార్డుకు ఎంపికై 1.50 కోట్ల నగదు బహుమతిని గెలుచుకుంది. ఈ నేపథ్యంలో నాయనూరు పంచాయతీలో జరిగిన అభివృద్ధి కార్యక్రమాలను పరిశీలించేందుకు కేంద్ర బృందం పర్యటించనున్నట్లు సమాచారం.

## శ్రీ సదాశివేశ్వర స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు

పుత్తూరు రూరల్, మే 13 ప్రభాతవార్త:
పుత్తూరు పట్టణంలోని కార్వేటినగరం రోడ్డులో వెలసిన శ్రీ కామాక్షి సమేత శ్రీ సదాశివేశ్వర స్వామి ఆలయంలో వార్షిక బ్రహ్మోత్సవాలు ఈ నెల 19వ తేదీ నుంచి 28 తేదీ వరకు నిర్వహించనున్నట్లు ఆలయ ఛైర్మన్ దిలీప్‌కుమార్, కమిటీ సభ్యులు తెలిపారు. ఈ వార్షిక బ్రహ్మోత్సవాలకు నగరి ఎమ్మెల్యే గాలి భానుప్రకాష్ ముఖ్య అతిథిగా హాజరవుతున్నట్లు ఆయన వివరించారు. ఈ నెల 18న సోమవారం ఉదయం 9 గంటలకు విఘ్నేశ్వర పూజ, అభిషేకం, 10 గంటలకు గోపూజ, సాయంత్రం వాస్తు శాంతి అంకురార్పణ, సాయంత్రం వినాయకస్వామి ఊరేగింపు, 19న మంగళవారం ఉదయం అభిషేకం, ధ్వజారోహణం, రాత్రి చంద్ర ప్రభ వాహనంపై ఊరేగింపు, 20న బుధవారం ఉదయం అభిషేకం, రాత్రి యాలి వాహనం, 21న గురువారం ఉదయం అభిషేకం, హంస వాహనం ఊరేగింపు, 22న శుక్రవారం ఉదయం అభిషేకం, రాత్రి శేష వాహనంపై ఊరేగింపు, 23న శనివారం ఉదయం అభిషేకం, రాత్రి నందిసేవ కార్యక్రమం, 24న ఆదివారం ఉదయం అభిషేకం, రాత్రి గజ వాహనంపై ఊరేగింపు, 25న సోమవారం ఉదయం అభిషేకం, రాత్రి రథోత్సవం, 26న మంగళవారం ఉదయం అభిషేకం, సాయంత్రం కల్యాణోత్సవం ఈ ఉత్సవానికి ఎమ్మెల్యే గాలి భానుప్రకాష్ హాజరై అమ్మవారికి, స్వామివారికి పట్టువస్త్రాలు సమర్పణ, 27న బుధవారం ఉదయం అభిషేకం, అలాగే 10.30 గంటలకు నటరాజ్ స్వామి అభిషేకం, రాత్రి అధికారనంది వాహనంపై ఊరేగింపు, 28న ఉదయం అభిషేకం అనంతరం కలశాభిషేకం, సాయంత్రం ధ్వజావరోహణం, రాత్రి ఏకాంతసేవతో బ్రహ్మోత్సవాలు ముగిస్తాయని ఆలయ కార్య నిర్వహణ అధికారి పి.జయకృష్ణ తెలిపారు.

## మంచినీటి సమస్య పరిష్కారానికి చర్యలు



విజయపురం, మే 13 ప్రభాతవార్త:
మంచినీటి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నట్లు ఎంపీడీవో హరిప్రసాద్ రెడ్డి, ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈఈ గిరీష్ కుమార్‌లు పేర్కొన్నారు. వేసవిని దృష్టిలో ఉంచుకుని మండలంలో మంచినీటి సమస్య రాకుండా ఉండేందుకు తగు జాగ్రత్తలు తీసుకుం టున్నట్లు తెలిపారు. అందుకు అవసర మైన చేతిపంపుల మరమ్మతులను చేపడుతున్నట్లు తెలిపారు. మంలంలో 25 గ్రామ పంచాయతీల్లో మొత్తం 178 చేతి పంపులు ఉండగా వాటిలో 92 మాత్రమే పని చేస్తున్నాయని వివరించారు. ఇందులో 32 చేతి పంపులు పనికి రాకుండా పోయాయన్నారు. ఇటీవల మండలంలోని ఎల్లసముద్రం, పన్నూరు దళితవాడ, పన్నూరు, శ్రీహరిపురం, కోసలనగరం, మిట్ట కండ్రిగ, పాతార్కాడు, విజయపురం, మిట్టూరు, విజయపురం సూరికాపురం తదితర గ్రామాల్లో మరమ్మతులకు గురైన చేతిపంపులను బాగు చేసినట్లు తెలిపారు. ఎమ్మెల్యే గాలి భానుప్రకాష్ ఆదేశాల మేరకు ఎంపీపీ లక్ష్మిపతిరాజు అనుమతితో చేతిపంపులు మరమ్మతులకు 15వ ఆర్థిక సంఘం మండల గ్రాంట్ నిధులతో సుమారు 4 లక్షల 24 వేలు అవసరమైన చేతి పంపుల సామగ్రిని కొనుగోలు చేసినట్లు వివరించారు. ఏ గ్రామంలోనైనా మంచినీటి సమస్య ఎదురైనప్పుడు అధికారుల దృష్టికి తీసుకువస్తే తక్షణం సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు.

## జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ ఆధ్వర్యంలో పలు క్రీడల్లో ఖాళీల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానం

తిరుపతి క్రీడ, మే 13, ప్రభాతవార్త:
స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ (శాప్) ఆధ్వర్యంలో శాప్ అకాడమీలు 2026-27 సంవత్సరానికి రాష్ట్ర స్థాయి ఎంపికల నిర్వహణ జరుగునని జిల్లా క్రీడ ప్రాధికార సంస్థ అధికారం శశిధర్ తెలిపారు. అందులో భాగంగా జూడో విభాగంకు ఈనెల 20వ తేదీ, బ్యాడ్మింటన్‌కు 21, బాక్సింగ్ విభాగంకు 23వ తేదీ, వెయిట్ లిఫ్టింగ్ విభాగంలో 24వ తేదీ, రైఫిల్ షూటింగ్ విభాగంలో 24వ తేదీ, లాన్ టెన్నిస్ విభాగం ఎంపికలు జరుగుతాయని తెలిపారు. ఆసక్తి కలిగిన వారు వారి పేర్లు నమోదు చేసుకోవాలనుకునే క్రీడాకారులు తిరుపతి శ్రీ నివాస కాంప్లెక్స్, డిస్ట్రిక్ట్ స్పోర్ట్స్ అథారిటీలో ఉదయం 7:00 గంటలకు రిపోర్టు చేయాలని తెలిపారు. బాలురు, బాలికలు 15 సంవత్సరాలు పైబడిన వారు, 19 సంవత్సరాలలోపు వయస్సు వారు వారి పేర్లు నమోదు చేసుకోవడానికి అర్హులు అన్నారు. క్రీడల వారీగా వున్న ఖాళీలు వివరాలు మేరకు జూడో విభాగంలో బాలురు 10, బాలికలు 10, బ్యాడ్మింటన్ విభాగంలో బాలురు 10, బాలికలు 10, బాక్సింగ్ విభాగంలో బాలురు 15, వెయిట్‌లిఫ్టింగ్ విభాగంలో బాలురు 15 వున్నాయన్నారు. క్రీడాకారులు పేర్లు నమోదుకు శాప్‌వెబ్‌సైట్‌లో నమోదు చేసుకోవాలన్నారు.

## ఏపీఆర్‌జేసీ ఫలితాల్లో స్టేట్ ఫస్ట్‌తో విశ్వం ఘన విజయం



తిరుపతి విద్య, మే 13 ప్రభాతవార్త
ఆంధ్రప్రదేశ్ రెసిడెన్షియల్ జూనియర్ కాలేజీ (ఏపి ఆర్ జే సి )2026 ప్రవేశ పరీక్ష ఫలితాల్లో తిరుపతి కేంద్రంగా పనిచేస్తున్న విశ్వం విద్యా సంస్థలు విద్యార్థులు విశేష ప్రతిభ కనబరిచారు. రాష్ట్ర స్థాయిలో స్టేట్ ఫస్ట్ ర్యాంకుతో పాటు టాప్20లో 15 ర్యాంకులు సాధించి సంస్థ మరోసారి తమ ప్రతిభను చాటుకుంది.ఏప్రిల్ 24న నిర్వహించిన ఏపీఆర్‌జేసీ ప్రవేశ పరీక్షలో విశ్వం విద్యా సంస్థలో శిక్షణ పొందిన విద్యార్థి వి. మొక్షి త్ రాష్ట్ర స్థాయి ప్రథమ ర్యాంకు సాధించాడు. అలాగే టి. శ్రీ దర్శిని 8వ ర్యాంకు, కే. పవ్యశ్రీ 9వ ర్యాంకు, కే. హర్షవర్ధన్ 11వ ర్యాంకు, కే. జ్యోత్స్న 12వ ర్యాంకు, ఎన్. హాసిని 13వ ర్యాంకు, ఈ. మునిశంకర్ 14వ ర్యాంకు, బి. హర్షిత్ 15వ ర్యాంకు, పి. తేజస్వి 16వ ర్యాంకు, కే. హర్ష 17వ ర్యాంకు, వి. పూజ 18వ ర్యాంకు, ఎం. చారుణ్య, కే. గీతిక 19వ ర్యాంకులు, ఏ. రితీష్ కుమార్, కే. ధోనీష్ 20వ ర్యాంకులు సాధించారు.ఈ సందర్భంగా విశ్వం విద్యా సంస్థల అధినేత డా. ఎన్. విశ్వనాథ్ రెడ్డి మాట్లాడుతూ, పోటీ పరీక్ష ఏదైనా రాష్ట్ర, జాతీయ స్థాయిల్లో ప్రథమ ర్యాంకులు సాధించడం విశ్వం విద్యార్థులకు ఆనవాయితీగా మారిందన్నారు. గత 36 సంవత్సరాలుగా విద్యారంగంలో సంచలన ఫలితాలు సాధిస్తూ కొత్త రికార్డులు సృష్టించడం తమ సంస్థ ప్రత్యేకత అని తెలిపారు.విద్యార్థుల విజయాలకు కృషి చేసిన అధ్యాపక బృందానికి, తల్లిదండ్రులకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు బాటలు వేయడమే లక్ష్యంగా నాణ్యమైన విద్య అందిస్తున్నామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో అకడమిక్ డైరెక్టర్ ఎన్. విశ్వచందన్ రెడ్డి, ఎన్. విశ్వశ్రీ, కరస్పాండెంట్ తులసి విశ్వనాథ్ రెడ్డి, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొని విజేతలను అభినందించారు.

## భకులకు అసౌకర్యం కలగకుండా పటిష్ట భద్రత



చిత్తూరు, మే 13 ప్రభాతవార్త:
చిత్తూరు నడివీధి గంగమ్మ జాతర సందర్భంగా భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా పటిష్ట భద్రత ఏర్పాటు చేసినట్లు ఎస్పీ తుషార్ డూడి పేర్కొన్నారు. గంగజాతర పురస్కరించుకుని బుధవారం సాయంత్రం చిత్తూరు ప్రధాన రహదారుల్లో ఓం శక్తి భక్తుల విన్యాసాలు వుండటంతో ఈ విన్యాసాలు జరిగే రహదారులను ఎస్పీ తుషార్ డూడి పరిశీలించారు. అలాగే ఎస్పీ తుషార్ డూడి బజారువీధిలో నడివీధి గంగమ్మ ఆలయ పరిసరాలు, చర్చి వీధిల్లో బందోస్తు ఏర్పాట్లను పరిశీఇంచారు. ఈ సందర్భంగా ఎస్పీ ఊరేగింపు జరిగే ప్రధాన మార్గాలు, భక్తుల రద్దీ అధికంగా వుండే ప్రాంతాలు, ట్రాఫిక్ మళ్లింపు చర్యలు, సిసి కెమెరాల పర్యవేక్షణ, అత్యవసర సేవలు అందుబాటు తదితర అంశాలపై ఎస్పీ అధికారులతో సమీక్షించారు. అలాగే భక్తుల రాకపోకలకు ఎలాంటి ఆటంకం కలగకుండా చర్యలు తీసుకోవాలని, మహిళలు, చిన్నపిల్లలు, వృద్ధులకు ప్రత్యేక సౌకర్యాలు కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ డిఎస్పీ మహబూబ్ భాషా,

## నీటి ఎద్దడితో చీనీ తోటలను సంరక్షి ంచుకోవాలి

### శాస్త్రవేత్త తనూజ...

రైల్వే కోడూరు రూరల్, మే 13 ప్రభాతవార్త



రైల్వే కోడూర్ నియోజకవర్గంలోని ఓబులవారిపల్లె మండలం బాల్ రెడ్డి పల్లెలో సాగు చేస్తున్న చీని తోటలను వైయస్సార్ ఉద్యాన పరిశోధన స్థాన శాస్త్రవేత్తలు డాక్టర్ తనూజ, శివరాం, యోహాన్ శాస్త్రవేత్తలు పంటలను పరిశీలించి ముఖ్యంగా నేలలో తేమను కాపాడడానికి మొక్కల మొదల చుట్టూ ఎండు ఆకులు, వరిగడ్డి లేదా నల్ల పాలు తీన్ మల్చింగ్ చేసుకోవాలని పూత కాయలు ఏర్పడడం మరియు కాయలు పెరగడం వంటి కీలక దశలో నీటిని సమర్థవంతంగా వినియోగించుకోవడానికి మరియు నాణ్యమైన దిగుబడిని మెరుగుపరచుకోవడానికి బిందు సేద్యం అవలంబించడం మంచిదని ఎండ తీవ్రత అధికమైనప్పుడు ఆకుల ఉష్ణోగ్రతను తగ్గించడానికి సహాయపడే కాయొలిన్ లిక్విడ్, యాంటీ ట్రాన్స్ డెంట్లను వాటితోపాటు ఆకులపై పిచికారి చేయడం ద్వారా నీటి ఎద్దడి సమర్థవంతంగా ఎదుర్కోవచ్చని శాస్త్రవేత్తలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రైల్వే కోడూరు ఉద్యాన శాఖ అధికారి భాస్కర్, రైతులు పాల్గొన్నారు.

## మహానాడు సమీక్ష సమావేశంలో పాల్గొన్న పంతగాని...



రైల్వే కోడూరు రూరల్, మే 13 ప్రభాతవార్త
ఈనెల 27, 28,29 తేదీలలో జరగనున్న మహానాడు 2026 సన్నాహక సమావేశంలో సహచర మంత్రులతో కలిసి సమీక్ష సమావేశంలో పాల్గొన్నట్లు రాష్ట్ర టిడిపి యువ నాయకులు సాంస్కృతిక విభాగం అధ్యక్షులు పంతగాని నరసింహ ప్రసాద్ తెలిపారు. మహానాడు కమిటీలలో సభ్యులు, ప్రజా ప్రతినిధులతో పాటు సాంస్కృతిక కమిటీ కన్వీనర్ గా, మీడియా సాంస్కృతిక సభ్యులతో సమావేశంలో పాల్గొన్నారు అని తెలిపారు. మహానాడు నిర్వహణ, సాంస్కృతిక కార్యక్రమాలు సమన్వయంపై పలు కీలక అంశాలను సభ్యులతో మంత్రులతో చర్చించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి విచ్చేసే కల్చర్ టీమ్స్ ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని పంతగాని సూచించారు. మహానాడు విజయవంతం కావాలంటే ప్రతి కమిటీ సమన్వయంతో బాధ్యతాయుతంగా పనిచేయాలని సమావేశంలో పంతగాని నరసింహ ప్రసాద్ చర్చించారు. ఈ సమావేశంలో రాష్ట్ర హోమ్ మినిస్టర్ వంగలపూడి అనిత, తిరుపతి జిల్లా పార్లమెంట్ అధ్యక్షురాలు పనబాక లక్ష్మి తో పాటు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## నాసిరకంగా ట్రాన్స్ఫార్మర్ దిమ్మెలు... పనులు

### చేతివాటం ప్రదర్శించారని ఆరోపణలు...



ఓబులవారిపల్లి, 13 మే ప్రభాతవార్త
రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మక చేపట్టిన ప్రతి గ్రామానికి 24 అవర్స్ సప్లై ఇవ్వాలని దేశంతో ప్రతి గ్రామం వద్ద ట్రాన్స్ఫారం లు అమర్చాలని ఉద్దేశంతో కొంతమంది విద్యుత్ కాంట్రాక్టర్లకు కాంట్రాక్టర్లు ఇవ్వడంతో నాసిరకంగా పోలు కరెంటు స్తంభాలు కూర్చోడం అలాగే ట్రాన్స్ఫార్మర్ దిమ్మెలకు కాంక్రీట్ వేశారు తప్ప వాటి పర్యవేక్షణ పరిరక్షణ మార్చాలని విమర్శలున్నాయి ఎందుకంటే ట్రాన్స్ఫార్మర్ దిగులు . నిర్మించినప్పటి నుంచి చుక్క నీళ్లు కూడా దిమ్మెలకు పోయకుండా వాటిని నాసిరకంగా పనులు చేపడుతూ సున్నం వేసి ఉత్సవ విగ్రహం ల నిలబెట్టారని పలువురు విమర్శిస్తున్నారు ఎప్పటికైనా సిమెంట్ కాంక్రీట్ కు మీరు ఎంత తాగితే అంత బలంగా దూరంగా ఉంటాయని అందరికీ తెలుసు, కానీ కాంట్రాక్టర్లు మాత్రం పట్టినట్లు మనకెందుకు అన్నట్లు బిల్లు అయితే చాలు జోగులను నింపుకుంటే చాలానే ఉద్దేశంతో చేతివాటం ప్రదర్శిస్తూ ఐదు మండలాల్లోనూ కొంతమంది కాంట్రాక్టర్లు గొల్ల తనం ప్రదర్శిస్తున్నారని విమర్శలు లేకపోలేదు ఇప్పటికైనా సంబంధిత ఉన్న అధికారులు పర్యవేక్షణ పర్యవేక్షణ కల్పించి విద్యుత్ కాంట్రాక్టర్ పనులు నాణ్యతగా చేపట్టాలని పలువురు కోరుతున్నారు, అంతేకాకుండా ఓబులవారిపల్లి, చిట్వేలి, పొలం పేట, రైల్వే కోడూరు, పెనగలూరు మండలాల్లో కూడా ఇదే తంతు వ్యవహరిస్తున్నట్లు సమాచారం అందితో ఉన్నత అధికారులు పర్యవేక్షి ంచాలని పలువురు కోరుతున్నారు.

## రైల్వే కోడూరు అభివృద్ధికి అధికారులు సమాయత్తంకండి

### ఎమ్మెల్యే అరవ శ్రీధర్

రైల్వే కోడూరు రూరల్, మే 13 ప్రభాతవార్త




రైల్వే కోడూర్ నియోజకవర్గ అభివృద్ధిపై సంబంధిత అధికారులు సమాయత్తంగా సమన్వయంతో పనిచేయాలని రైల్వే కోడూర్ ఎమ్మెల్యే శ్రీధర్ అన్నారు. బుధవారం రైల్వే కోడూరు పట్టణంలోని ఎంపీడీవో ఆఫీస్ నందు రైల్వే కోడూరు నియోజకవర్గస్థాయి మండల అధికారుల సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా స్వర్ణ కోడూరు అనే బ్రోచర్ను సంబంధిత అధికారులతో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న రోజుల్లో రైల్వే కోడూరు అభివృద్ధిపై అధికారులందరూ సమాయత్తంగా సమన్వయంతో అభివృద్ధిలో పాలీ భాగస్తులు కావాలని ఆయన సూచించారు. అదేవిధంగా ప్రజలు ఇచ్చే ఫిర్యాదుల పట్ల వేగవంతంగా పనిచేసే రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లు చేపడుతున్న సంక్షేమాలను అధికారులు ప్రజల ముంగిట చేర్చాలని పిలుపునిచ్చారు రానున్న రోజుల్లో అభివృద్ధి ధ్యేయంగా అధికారులు పనిచేసే రాష్ట్ర ముఖ్యమంత్రి ఉప ముఖ్యమంత్రి కి మంచి పేరు తేవాలని ఆయన సూచించారు. అదేవిధంగా విధుల పట్ల నిరక్ష్యం చేస్తే శాఖాపరమైన చర్యలు తీసుకుంటానని హెచ్చరించారు. ప్రతి ఒక్క ఉద్యోగస్తులు వారికి ఇచ్చిన విధులను విధిగా పట్టించి నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నిలపాలని కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన రాష్ట్ర నాయకులు తాతంశెట్టి నాగేంద్ర, మార్కెట్ కమిటీ ఛైర్మన్ పగడాల వరలక్ష్మి మ్మ, నియోజకవర్గ ప్రత్యేక అధికారి బిజెపి నాయకులు శ్రీధర్, ఆర్డబ్ల్యూఎస్, ఏపీ ఎస్పీడీసీఎల్, రెవెన్యూ అధికారులు, పంచాయతీరాజ్ డిఇ బాల నరసింహులు, తాసిల్దార్ అమర్నాథ్, ఆర్ఐ లక్ష్మీ మ్మదేవి, ఏపిఎం వసుంధర, ఐదు మండలాలకు చెందిన మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

## మాతృసేవకు మమకారం .. నర్సింగ్ సేవకు గౌరవ వందనం




పుత్తూరు రూరల్, మే 13 ప్రభాతవార్త:
నర్సింగ్ దినోత్సవాన్ని పురస్కరించుకుని హానీ ఫ్రెండ్స్ అసోసియేషన్ సభ్యులు విశిష్ట సేవలు అందించిన వృద్ధ మహిళలు, ఆశా వర్కర్లను ఘనంగా సత్కరించారు. పుత్తూరు, గోవిందపాళెం, గొల్లపల్లి పీహెచ్‌సీలలో పని చేస్తున్న ఆశ వర్కర్లతో పాటు 75 ఏళ్లు నిండిన విశ్రాంత మహిళలను స్థానిక విశ్రాంత భవనంలో శాలువలతో సన్మానించారు. అదే విధంగా కల్యాణపురం వృద్ధాశ్రమంలోని మహిళలతో కలసి కేక్ కట్ చేసి చీరలు పంపిణీ చేశారు. కార్యక్రమం ప్రారంభానికి ముందు ఈ ఏడాదిలో మరణించిన హానీ ఫ్రెండ్స్ సభ్యులకు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కృపావరం, మారెమ్మ, పెంచలమ్మ, స్వర్ణ, చాముండేశ్వరి, హైమావతి, ప్రసన్న, హానీ ఫ్రెండ్స్ సభ్యులు పాల్గొన్నారు.

# తిరుపతి డివిజన్

## చిట్టత్తూరు సచివాలయం...ఖాళీ కుర్చీలతో దర్శనం


చిటతూరు సచివాలయంలో ఖాళీగా దర్శనమిస్తున్న కుర్చీల

తొట్టంబేడు మే 13 ప్రభాతవార్త : మండలంలోని సచివాలయ ఉద్యోగుల పని తీరు వేరయా! అనే వాదన వినబడుతుంది. ప్రభుత్వం సచివాలయ ఉద్యోగులకు సర్వాధికారాలు కల్పించారు. దాంతో అక్కడ పని చేసే ఉద్యోగులు తిరుగులేని విధంగా మారారు. ముఖ్యంగా తొట్టంబేడు మండలంలోని సచివాలయాల పని తీరు మారిందంటున్నారు. పరిపాలనలో పారదర్శకత కోసం ప్రభుత్వం సచివాలయ వ్యవస్థను రూపొందిస్తే కొండ నాల్కకు మందేస్తే ఉన్న నాలుక ఊడిందన్నట్లు సచివాలయ సిబ్బంది పని తీరు మారింది. తొట్టంబేడు మండలం చిట్టతూరు సచివాలయం బుధవారం ఉదయం ఖాళీ కుర్చీలతో దర్శనమిచ్చింది. సచివాలయ ఉద్యోగులు ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు తమ విధులకు హాజరై ప్రజల సమస్యలు పరిష్కరించాలని నిబంధన ఉంది. అయితే ఉదయం 11 గంటలైనా ఉద్యోగులు కార్యాలయానికి రాక పోవడంపై వారి పనితీరు ఏమిటో అర్థమవుతుంది. తొట్టంబేడు మండలంలో 27 పంచాయతీలు ఉన్నాయి. అందులో భాగంగా ఈ మండలంలో 20 నుంచి 25 గ్రామ సచివాలయాలు ఉన్నాయి. అయితే ఈ మండలంలో కొన్ని సచివాలయాల్లో సిబ్బంది కొరత ఉన్నట్టు సమాచారం. కొంతమంది సచివాలయ ఉద్యోగస్తులు ఎప్పుడు వస్తారు ఎప్పుడు వెళ్తారో కూడా తెలియని పరిస్థితి. గ్రామస్తులు ఉద్యోగస్తులను అడిగితే బయట సమావేశాలున్నాయి, బయట పనులు ఉన్నాయి అని దాటవేస్తున్నారు. ఉద్యోగస్తులకు విధులకు హాజరు కాకపోవడం పై తీవ్రమైన విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు దీనిపై దృష్టి సారిస్తే బాగుంటుందని గ్రామస్తులు అభిప్రాయపడుతున్నారు.

## తెలుగు గంగలో యువకుడి శవం!

తొట్టంబేడు,మే 13 ప్రభాతవార్త: మండలంలోని కల్లిపూడి వద్ద తెలుగుగంగ కాలువలో ఓ యువకుడి శవాన్ని తొట్టంబేడు పోలీసులు కనుగోన్నారు. సమీపంలోని గ్రామస్తులు అందించిన సమాచారం మేరకు పోలీసులు శవాన్ని కాలువలోంచి బయటకు తీసారు. అయితే ఆతను ప్రమాదవశాత్తు కాలువలో పడ్డాడా? లేక ఎవరైనా ఆతన్ని హతమార్చి కాలువలో పడేశారా? అనే దిశగా పరిశీలిస్తున్నారు. శవాన్ని బయటకు తీసిన పోలీసులు ఆతని పేరు శశికుమార్ (22)గా ఆతని వద్ద ఉన్న చరవాణి ఆదారంగా గుర్తించారు. ఆతను శ్రీకాళహస్తి కాగితాల దళితవాడకు చెందిన యువకుడుగా గుర్తించారు. నాయుడుపేట నుంచి మోటార్‌బైక్ తీసుకొచ్చినట్లు కూడా పోలీసులకు సమాచారం అందినట్లు సమాచారం.ఈ సంఘటనకు సంబంధించి తొట్టంబేడు ఎస్ఐ బి.బాలకృష్ణ కేసు పరిశీలిస్తున్నారు. అయితే కుటుంబసభ్యులు ఇంకా ఎలాంటి ఫిర్యాదు చేయలేదని తెలిసింది.

## ఎస్వీయూలో వికసిత్ భారత్2047 గ్రంథావిష్కరణ




తిరుపతి విద్య, మే 13 ప్రభాతవార్త శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం రాజకీయ శాస్త్రం, ప్రజాపాలన విభాగం ఆధ్వర్యంలో వికసిత్ భారత్2047 వైపు భారత ప్రస్థానం గ్రంథావిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఎస్వీయూ సెనేట్ హాల్‌లో జరిగిన విశ్వవిద్యాలయ ఉపకులపతి ప్రొఫెసర్ నర్సింగరావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ`వికసిత్ భారత్ 2047 గ్రంథం భారత భవిష్యత్తు అభివృద్ధికి మార్గదర్శకంగా నిలుస్తుందని తెలిపారు. విశ్వవిద్యాలయాలు పరిశోధనల ద్వారా జ్ఞానాన్ని సృష్టించి దేశాభివృద్ధిలో కీలక పాత్ర పోషించాలని సూచించారు.గ్రంథ సంపాదకుడు ప్రొఫెసర్ బీవీ మురళీధర్ మాట్లాడుతూ, భారతదేశం ప్రపంచ వేదికపై ఎదుగుతున్న శక్తిగా నిలుస్తోందని, ఈ గ్రంథం జాతీయ, అంతర్జాతీయ అంశాలపై నాణ్యమైన పరిశోధనలకు ఉపయోగపడుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంపాదకులు డాక్టర్ కేఎస్ కన్నన్, డాక్టర్ నాగరత్నం రెడ్డి, అధ్యాపకులు, పరిశోధకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## గంగ జాతరకు సర్వం సిద్ధం

### నేడు అమ్మవారి శిరస్సు ఊరేగింపు



పలమనేరు, మే 13, ప్రభాతవార్త: పలమనేరులో అత్యంత వైభవంగా జరిగే గంగజాతరకు సర్వం సిద్ధమైంది. ఈ నెల 14న అమ్మవారి శిరస్సు ఊరేగింపు వైభవంగా జరుగుతుంది. ఈ నెల 15న గంగజాతర, 16న జలధి ఉత్సవంతో జాతర ముగుస్తుంది. మూడు రోజుల పాటు జరిగే గంగజాతర ఈ ప్రాంత వాసులకు కన్నుల పండుగే. ఇందులో భాగంగా 14న రాత్రి 10 గంటలకు గంగమ్మగుడి నుండి గంగమ్మ పుట్టిల్లుగా భావించే రుక్మిణీ సమేత వేణగోపాలస్వామి గుడినుండి ఊరేగింపు బయలు దేరుతుంది. చీర సారెలతో పసుపు కుంకుమలతో పుట్టింటి నుండి అమ్మవారి శిరస్సును పూజలతో ఊరేగింపుగా తీసుకు వస్తారు. చుట్టు పక్కల ప్రాంతాలతో పాటు తమిళనాడు కర్నాటక నుండి కూడా గంగజాతరకు అధిక సంఖ్యలో ప్రజలు తరలివస్తారు. దీంతో రాత్రివేళలో వీధులన్నీ కిటకిటలాడు తాయి. దారి పొడవునా బాణ సంచా కాల్పులు, నయాండి డ్యాన్సులు, కోలాటములు, భజనలతో ఊరేగింపు కోలాహలంగా వుంటుంది. దారిలో మేకపోతులు, పొట్టేళ్ళు కోళ్ళు బలిదానాలతో పాటు బస్తాల కొద్దీ టెంకాయలు పగుల గొట్టి మొక్కుబడులు తీర్చుకుంటారు. వేణుగోపాల స్వామి గుడి నుండి ఎంబిటి రోడ్డు, జవిళివీధి, బజారువీధి, గంగమ్మగుడి వీధి నుంగి గంగమ్మగుడి వరకు ఊరేగింపు కొనసాగుతుంది, ఆర్టీసీ బస్టాండులో కంబాణ వేడుకలు విశేషంగా ఆకట్టుకుంటాయి. అలాగే ఆర్టీసీ బస్టాండులో సాంస్కృతి కార్యక్రమాలు, పులితలా బీడీ డ్యాన్సులు ఉంటాయి, తెల్లవారు జామున 5 గంటలకు ఊరేగింపు గంగమ్మగుడి చేరుతుంది. అప్పటికే గుడిలో ప్రతిష్టించిన విగ్రహంపై అమ్మవారి శిరస్సును ప్రతిష్టిస్తారు. మహిళల మంగళహారతులు, పిండిదివ్వెలు నైవేద్యాలతో అమ్మవారికి పూజలు చేసి ఉదయాత్పూర్వం 6 గంటల లోపు దున్నపోతును బలి ఇచ్చి పెద్దగుమ్మడికాయ బలిదానంతో జాతర నిర్వహిస్తారు. పొట్టేళ్ళు మేకపోతులు, కోళ్ళు బలిదానాలు యధేశ్చగా ఉంటాయి. అప్పటి నుండి అమ్మవారి విశ్వరూప దర్శనం ప్రారంభమై మరుసటి రోజు ఉదయం వరకు కొనసాగుతుంది. అనంతరం చివరిసారిగా పూజలు చేసి అమ్మవారి శిరస్సును విగ్రహం నుండి వేరు చేసి జలధికి తరలిస్తారు. మేళతాళాలు, బ్యాండు వాయిద్యాలు, బాణసంచా కాల్పులతో ఊరేగింపుగా వెళ్ళి ఆర్టీసీ డిపో వెనుక పాడు బడ్డ బావిలో అమ్మవారి విగ్రహం జలధి చేస్తారు. దీంతో మూడు రోజుల గంగజాతర ముగుస్తుంది,

## రైతులకు మొబైల్‌లోనే సమగ్ర వ్యవసాయ సమాచారం

### - రైతులు యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకుని నమోదు చేసుకోసుకోవాలి

రొంపిచెర్ల, మే 13, ప్రభాతవార్త: రైతులకు అవసరమైన అన్ని వ్యవసాయ సమాచారాన్ని ఒకే వేదికపై అందుబాటులోకి తీసుకురావడానికి ప్రభుత్వం రూపొందించిన ఏపీ ఎఐఎంఎస్ 2.0 యాప్‌ను ప్రతి రైతు ఉపయోగించుకోవాలని పుంగనూరు వ్యవసాయ సహాయ సంచాలకులు శివకుమార్ కోరారు. గూగుల్ ప్లే స్టోర్ ద్వారా రైతులు తమ ఆధార్ నంబర్, ఆధార్‌కు లింక్ అయిన మొబైల్ నంబర్ సహాయంతో యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకుని నమోదు చేసుకోవచ్చని తెలిపారు. ఇప్పటి వరకు రొంపిచెర్ల మండలంలో 1070 మంది రైతులు ఏపీఎఐఎంఎస్ 2.0 యాప్‌లో నమోదు చేసుకున్నట్లు వెల్లడించారు. ఈ యాప్ ద్వారా రైతులు తమ భూమి కమతాల వివరాలను సర్వే నంబర్ వారీగా తెలుసుకోవడంతో పాటు రైతు సేవా కేంద్రం ఇన్‌చార్జ్‌ల ద్వారా నమోదు చేసిన పంట బుకింగ్ వివరాలను కూడా పరిశీలించవచ్చన్నారు. రైతులు తాము సాగు చేసిన పంటల వివరాలను స్వయంగా నమోదు చేసుకునే సౌకర్యం కూడా యాప్‌లో అందుబాటులో ఉందన్నారు. అదేవిధంగా వ్యవసాయ శాఖ విడుదల చేసే నోటిఫికేషన్లు, పంటలకు సంబంధించిన ముఖ్యమైన సూచనలు, మార్కెట్ ధరలు, వ్యవసాయశాఖ వార్తలు మరియు బులెటిన్లు కూడా యాప్ ద్వారా అందుబాటులో ఉంటాయని తెలిపారు. పంటలపై వచ్చే తెగుళ్లు, వ్యాధులపై ముందస్తు హెచ్చరికలు రైతులకు చేరే విధంగా యాప్‌ను రూపొందించారని చెప్పారు.అంతే కాకుండా రైతు సేవా కేంద్ర ఇన్‌చార్జ్‌లు, మండల వ్యవసాయ అధికారుల మొబైల్ నంబర్లు యాప్‌లో ఉండటంతో రైతులు నేరుగా అధికారులను సంప్రదించే అవకాశం కల్పించబడిందన్నారు. అందరు రైతులు ఏపీఎఐఎంఎస్ 2.0 యాప్‌ను గూగుల్ ప్లే స్టోర్ నుండి డౌన్‌లోడ్ చేసుకుని నమోదు చేసుకోవాలని కోరారు. అవసరమైతే రైతు సేవా కేంద్రం సిబ్బంది లేదా మండల వ్యవసాయ అధికారుల సహాయం పొందవచ్చని వ్యవసాయ సహాయ సంచాలకులు శివకుమార్ తెలిపారు.

## చెరుకు రైతులకు శిక్షణ కార్యక్రమం



నింద్ర,మే 13 ప్రభాతవార్త : మండల కేంద్రంలోని ఆర్‌బికె కార్యాలయంలో బుదువారం చెరుకు రైతులకు పెరుమాళ్ళ పల్లి వ్యవసాయా పరిశోధన కేంద్రం నుండి శాస్త్రవేత్తలు డాక్టరు యం.రెడ్డికుమార్, డాక్టర్ ఠాగూరు, యన్‌వి.సరళ, డాక్టర్ వజత వారు రైతులకు చెరుకులో కొత్త రకాలు, ఎరువులో యాజమాన్యం తెగులు వాటి గురించి వివరించడం జరిగింది.రైతులకు ఉచితంగా నానా,నానా డిఎపి,3జి గుళికలను యస్‌సి రైతులకు ఉచితంగా పంపిణి చేయడం జరిగింది.ఈకార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి తులసిరామ్,వ్యవసాయ సిబ్బంది తదితరులు పాల్గోన్నారు.

## నిత్యాన్నదాన పథకంలో భక్తులతో...చైర్మెన్ మమేకం


నిత్యాన్నదానంలో భక్తులను విచారిస్తున్నచైర్మెన్

శ్రీకాళహస్తి,మే 13 ప్రభాతవార్త: శ్రీకాళహస్తీశ్వరాయ పాలనలో ధర్మకర్తల మండలి చైర్మెన్ కొట్టెసాయి ప్రసాద్ భక్తులతో మమేకమౌతున్నారు. ఈ నేపధ్యంలో ఆలయానికి వచ్చే భక్తులుక్యూలైన్లలో ఎదుర్కొంటున్న సమస్యలను గురించి అడిగి తెలుసుకుంటూ...ఇఒ బికెవెంకటేశులు దృష్టికి తెచ్చి పరిష్కరిస్తున్నారు. ఆలయంలో భక్తులు ఎదుర్కొంటున్న వేసవి ఎండ వేడిమికి సంబంధించి ఆలయ ఇఒతో చర్చించిన మీదట వారు గర్భగుడిలో ఉన్న ఎసి సరిగ్గా పని చేస్తుందా? లేదా? అలాగే ఫ్యాన్ల ఏర్పాటు గురించి చర్యలు తీసుకున్నారు. అంతేకాక క్యూలైన్లలో భక్తుల ఇబ్బందులను గుర్తించి ముందుగానే బయట బస ఏర్పాటు చేసారు.

**నిత్యాన్నదాన పథకం పరిశీలన...**

ధర్మకర్తల మండలి చైర్మెన్ ఓ వైపు భక్తుల సదుపాయాలతో పాటు ఆలయం భక్తుల కోసం ఏర్పాటు చేసిన నిత్యాన్నదాన పథకంలో పర్యటించి అక్కడ తయారు అవుతున్న భోజనాలను పరిశీలిస్తున్నారు. అలాగే వంటకు వాడుతున్న సరకులను పరిశీలిస్తున్నారు. ఇక వండి భక్తులకు వడ్డిస్తున్న భోజనం, కూరలు రుచి చూస్తున్నారు. వంట మాస్టర్లకు సూచనలు ఇస్తున్నారు. కాగా బంతిలో కూర్చుని భోజనం చేస్తున్న భక్తులతో మమేకమై వంటలుఎలా ఉన్నాయి? సిబ్బంది తీరు ఎలా ఉంది? భోజనంలో ఏమైనా మార్పులు చేర్పులు చేపట్టాల్సి ఉందా? అని అడిగి తెలుసు కుంటున్నారు. భక్తుల సదుపాయాలకే పెద్ద పీట వేయాలని ఒక సారి వచ్చిన భక్తులు మరీ మరీ వచ్చే విధంగా భక్తులే భగవంతులుగా సేవలందించాలని సిబ్బందికి సూచిస్తున్నారు.

## అగ్రహారం గంగమ్మ జాతరలో మొక్కులు తీర్చుకున్న భక్తులు



వేపాకు చీర ధరించి వేయి కళ్ళదుత్తతో వెళుతున్న మొక్కుతీర్చుకునేందుకు వెళ్తున్న చిన్నారి

శ్రీకాళహస్తి,మే 13 ప్రభాతవార్త: తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలోనూ, పరిసరాల్లోని గ్రామాల్లో వేసవి కాలంలో జాతరలు, కొలు పులు, పొంగళ్ళ నిర్వహించటం ఆనవాయితి. ఈ నేపధ్యంలో తిరుపతి లోని తాతయ్యగుంట గంగమ్మజాతరతో పాటు శ్రీకాళహస్తిలోని బిపి అగ్రహారంలో జాతరను భారీ ఎత్తున నిర్వహిం చటం ఆనవాయితి. ఈ నేపధ్యంలో మంగళ వారం రాత్రి అగ్రహారంలో జాతర సంబరాలు చోటు చేసుకున్నాయి. శ్రీకాళహస్తిలోని అగ్రహార ంలో జరిగే జాతరకు నిర్వాహాకులు విద్యుత్ దీపాల తోరణాలతో ముస్తాబు చేసారు. శ్రీకాళహస్తి పట్టణంలో అంతర్భాగమైన బిపి అగ్రహారంలో బుధవారం జాతర సంబరాలు చోటు చేసుకున్నాయి. సమీపంలోని ఎ.ఎం పుత్తూరు, అరకొత్తురు, దొమ్మర మిట్టల్లో ఘనంగా జాతరలను నిర్వహించారు. దొమ్మరమిట్ట, ఎఎం పుత్తూరులోఈ ఏడాది అంగరంగవైభవంగా నిర్వహించారు. బిపి అగ్రహారంలో బుధవారం జాతర సందర్భంగా సంబరాలు చోటు చేసుకున్నాయి. రాత్రి అమ్మవారిని చక్కగా ముస్తాబు చేసి సప్పరంలో ప్రతిష్టించి ముసుగు తొలగించారు. బలి ఇచ్చి గ్రామోత్సవాన్ని నిర్వహి ంచారు. మేళ తాళాలతో,పంబజొళ్ళ మోతతో తప్పెట్ల దరువుతో మందుబాబులు నాట్యాలు చేస్తుండగా అమ్మవారి గ్రామోత్సవం శ్రీరామనగర్ కాలనీ, బాలాజి కాలనీల మీదుగా గ్రామోత్సవం సాగింది. జాతర సందదర్భంగా అగ్రహారం, ప్రాజెక్టు వీధుల్లో మాంసం దుకాణాలు విచ్చల విడిగా వెలిసినాయి. ఇక జంతు బలులు సాధారణంగా జరిగాయి. ఏలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా డివైయస్‌పి నరసింహామూర్తి సారధ్యంలో సిఐ ప్రకాష్ కుమార్ సూచనలతో, ఎస్ఐ రవి, సుబ్బారెడ్డి వారి సిబ్బంది బందోబస్తు నిర్వహించారు.

## గిడుగుకు స్వాగతం పలికిన కాంగ్రెస్ నాయకులు



శ్రీకాళహస్తి,మే 13 ప్రభాతవార్త: మాజీ ఎంఎల్‌సి కాంగ్రెస్ వర్కింగ్ కమిటి సభ్యుడు గిడుగు రుద్రరాజు తిరుపతి పర్యటనకు వచ్చారు. బుధవారం శ్రీకాళస్తికి చెందిన కాంగ్రెస్‌పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి తలపా దామోదర్‌రెడ్డి సారధ్యంలో పలువురు కాంగ్రెస్ నేతలు స్వాగతం పలికారు. ఆయనకు శ్రీకాళహస్తీశ్వరుని తీర్ధ ప్రసాదాలు అందించి దుశ్శాలువతో సత్కరించారు.ఈ కార్యక్రమాల్లో ఆయనతో పాటు సురేంద్రరెడ్డి, నాగరాజు, మహేష్, అరుణ్, చరణ్, జోసెఫ్ తదితరులు పాల్గొన్నారు.

## శివయ్య సన్నిధిలో కార్మికశాఖ మంత్రి



శ్రీకాళహస్తి,మే 13 ప్రభాతవార్త: శ్రీకాళ హస్తీశ్వరాలయంలో బుధవారం రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వసంసెట్టి సుభాష్ స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు. ఆయన ఆలయానికి రాగా దక్షిణ గోపురం వద్ద ప్రోటోకాల్ ఎఇఒ మోహన్, ఎపిఆర్ఒ రవిలు స్వాగతం పలికారు. స్వామి అమ్మ వార్ల అంతరాలయ దర్శనం తరువాత ఆయనకు మృత్యుంజయస్వామి ఆలయం వద్ద వేదపండితులతో ప్రత్యేకాశీర్వచనాలు అందించి స్వామి అమ్మవార్ల చిత్రపటాలను ఎఇఒ మోహన్,రవి కుమార్ అందించారు. ఏర్పాట్లను టెంపుల్ ఇన్స్పెక్టర్ సుదర్శనం నాయుడు, పర్యవేక్షకులు నాగభూషణం యాదవ్‌లు పర్యవేక్షించారు. ఆయనతో పాటు ఎంజిఎం నిర్వాహాకులు జి.మల్లికార్జున్‌నాయుడు ఉన్నారు.

## సురేష్‌కు స్వామి అమ్మవార్ల ప్రసాదాలు



శ్రీకాళహస్తి,మే 13 ప్రభాతవార్త: తిరుపతి జిల్లా పర్యటనకు వచ్చిన రాష్ట్ర పర్యాటకశాఖ మంత్రి కందుల సురేష్‌ను బుధవారం శ్రీకాళహస్తీశ్వరాలయ ధర్మకర్తల మండలి చైర్మెన్ కొట్టెసాయి ప్రసాద్ మర్యాదపూర్వకంగా కలసినారు.ఈ సందర్బంగా మంత్రికి శ్రీజ్ఞాన ప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీ శ్వరుని తీర్ధ ప్రసాదాలను అందించారు.అలాగే స్వామి వారి కండువాతో సత్కరించారు.ఈ సందర్బ ంగా మంత్రితో శ్రీకాళహస్తీశ్వరాలయానికి ప్రతి నిత్యం కనీసం 20వేల మంది భక్తులు వస్తున్నారు. ఈ ఆలయానికి అనుబంధ ఆలయాలతో పాటు సుందరమైన లోబావి ఉంది. పర్యాటక శాఖ బస్సులు వస్తున్నాయి. ఇక్కడ ఓ పర్యాటకశాఖ అతిధి గృహాన్ని మంజూరు చేయాలని ఇంకా ఎక్కువ పర్యాటక శాఖ బస్సులు వచ్చేటట్లు చూడాలని అభ్యర్థించారు.చైర్మెన్ అభ్యర్థనను పరిశీలిస్తామని మంత్రి భరోసా ఇచ్చారు.ఆయనతో పాటు జనసేన నాయకులు జిల్లా కార్యదర్శి జయప్రకాష్, చిరంజీవి తదితరులున్నారు.

## నిత్యాన్నదాన పథకానికి విరాళం



శ్రీకాళహస్తి,మే 13 ప్రభాతవార్త: శ్రీకాళహస్తీశ్వరా లయంలో నిర్వహిస్తున్న నిత్యాన్నదాన పథకానికి భక్తుల నుంచి భూరి విరాళాలు అందిస్తున్నారు.ఈ నేపధ్యంలో బుధవారం అమలాపురానికి చెందిన భక్తులు ఆర్‌ఎస్‌ఆర్‌ఎస్ నిఖిల్ తన కుటుంబ సభ్యులతో స్వామి అమ్మవార్లను దర్శించుకున్న తరువాత నిత్యాన్నదాన పథకంలో భోజనం చేసారు. వారు ఎఇఒ మోహన్‌ను కలసి తాము విరాళం అందిస్తామని రూ.46వేలు అందించారు.వారికి ఎఇఒ మోహన్ స్వామి అమ్మవార్ల అంతరాలయ దర్శనంతో పాటు వేదపండితులచే ప్రత్యేకాశీర్వచనాలు అందించారు. ఈ కార్యక్రమంలో ఎపిఆర్ఒ రవి పాల్గొన్నారు.

## మంత్రికి రుద్రాక్షమాలతో సన్మానం



శ్రీకాళహస్తి,మే 13 ప్రభాతవార్త: శ్రీకాళహస్తీశ్వరాలయ ధర్శనానికి వచ్చిన కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ ఎంజిఎం గ్రాండ్‌లో బస చేసారు.బుధవారం ఆయనకు శ్రీకాళహస్తికి చెందిన ప్రముఖ పారిశ్రామిక వెత్త, ఎంజిఎం గ్రూప్‌చైర్మెన్ గుడ్లూరుమల్లికార్జున్ నాయుడు ఆయనకు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత కార్మిక,కర్షక, విద్యార్థి సాధారణ పౌరులకు వరాల జల్లు కురిపిస్తున్నారని ఆయన వివరించారు. తన పరిశీలోని ఇఎస్ఐ వెసులుబాట్లుకు సంబంధించి గతంలో ఒక్క తల్లిదండ్రులకు మాత్రమే అవకాశం ఉండేది. ఎంజిఎం హాస్పిటల్స్‌లో కూడా ఇఎస్ఐ సదుపాయం కల్పించుటకు ఆప్షన్ తీసుకోవాలని మంత్రి సూచించారు. అలాగే మంత్రికి రుద్రాక్షల మాలను అందించారు. మంత్రికి 36 రుద్రాక్షల తో కూడిన మాలను బహూకరించటంతో మంత్రి సంతో సంతోష పడ్డారు. ఎంజిఎం గ్రాండ్ ఆవరణలో మల్లికార్జున్‌నాయుడు రుద్రాక్షల చెట్లను పెంచారు.ఈ తోటను పరిశీలించిన మంత్రి అభినందించారు. ఎంతో సంతోష పడ్డ మంత్రి మల్లికార్జున్ నాయుడును దుశ్శాలువతో సత్కరించారు.

## మహానాడు సన్నాహక సమావేశంలో రంగినేని



శ్రీకాళహస్తి,మే 13 ప్రబాతవార్త: ఈనెల 28న జరగనున్న మహానాడు నిర్వహణలో శ్రీకాళహస్తి నాయకులు కీలకం కానున్నారు. ఈ నేపధ్యంలో బుధవారం నెల్లూరులోని కిసాన్‌సెజ్ వద్ద జరిగిన మహానాడు సన్నాహక సమావేశంలో తిరుపతి పార్లమెంట్ ఉపాధ్యక్షుడు రంగినేని చెంచయ్య నాయుడు పాల్గొన్నారు.ఇక్కడ జరగనున్న మహా నాడులో వసతుల కమిటి సభ్యుడుగా రంగినేని చెంచయ్య నాయుడును నియమించారు. బుధవారం జరిగిన సమావేశంలో పాల్గొన్నారు. వచ్చిన అతిధులకు బస ఎలా ఎక్కడ ఏర్పాటు చేయాలనే అంశంపై సుదీర్ఘంగా చర్చించారు. ఈ సమావేశంలో పార్టీ అధ్యక్షుడు పల్లా శ్రీనివాసులు, అలాగేమంత్రి అచ్చమనాయుడు,మున్సిపల్ మంత్రి నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## పార్టీకి తీరని లోటు

ఏర్పేడు,మే 13 ప్రభాతవార్త: ఏర్పేడు మండలం చిన్న అంజిమేడుకు చెందిన ఓ సీనియర్ పార్టీ ఆకస్మిక మృతి పార్టీకి తీరని లోటు అని శాసనసభ్యుడు బొజ్జల సుధీర్‌రెడ్డి అన్నారు. బుధవారం ఆయన అంజిమేడు గ్రామానికి వెళ్లి సుధాకర్‌రెడ్డి చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. తన ఎన్నికల్లో సుధాకర్‌రెడ్డి ఆయన సొంత ఎన్నికల్లా పని చేసారన్నారు. నేడు ఆయన లేకపోవటం పార్టీకే కాక ఆయన కుటుంబానికి కూడా తీరని లోటు అన్నారు.

## నిరుపేదలపై ఎందుకింత కక్ష !



శ్రీకాళహస్తిరూరల్,మే 13 ప్రభాతవార్త: నిరుపేదల పట్ల మానవత్వంతో వ్యవహారించాల్సిన ప్రభుత్వాధికారులు ఏక పక్షంగా వ్యవహారిస్తున్నారని సిపిఐ నాయకులు ధ్వజ మెత్తారు. ఈ నేపధ్యంలో బుధవారం సిపిఐ నాయకులు శ్రీకాళహస్తి మండలంలోని రెడ్డిపల్లిలో పర్యటించారు. రెడ్డిపల్లి గ్రామానికి చెందదిన మల్లయ్య ఇంటిని రెవెన్యూ అధికారులు ఎంటువంటి నోటీసులు లేకుండా ఉద్దేశపూర్వ కంగా ఇళ్ళను జేసిబిలతో కొట్టి వేయటంతో మల్లయ్య కుటుంబం వీధిన పడ్డారన్నారు.నిరుపేదలపై ఎందుకింత కక్ష అని ప్రశ్నించారు.ఇలాంటి అవాంఛనీయ సంఘటనలకు అధికారులు స్వస్తి చెప్పాలన్నారు.ఈ మేరకు పరిశీలనలో సిసిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రామానాయుడు, జిల్లా కార్యదర్శి మురళి, నియోజకవర్గ కార్యదర్శి జనమాల గురవయ్య, ప్రజానాత్య మండలి జిల్లా అధ్యక్షులు చారులత, మండల కార్యదర్శి మించల శివకుమార్, వ్యవసాయకార్మిక సంఘం నాయకులు మణి తదితరులు పాల్గొన్నారు.

## శివయ్య సేవలో రామేశ్వరం ఎంఎల్ఏ



శ్రీకాళహస్తి,మే 13 ప్రభాతవార్త: దక్షిణ కైలాసంగా ప్రఖ్యాతి గాంచిన శ్రీకాళహస్తీశ్వరాలయానికి ఇటీవల తమిళనాడులో ఎన్నికలు జరిగి గెలిచిన రామేశ్వరం శాసనసభ్యుడు ఖాదర్‌బాషా, ముత్తరామలింగం విచ్చేసారు. ఎన్నికల తరువాత శ్రీకాళహస్తీశ్వరుని దర్శనానికి వచ్చిన మొదటితమిళనాడు ఎంఎల్ఏ ఇతనే. ఆతనికి దక్షిణ గోపురం వద్ద వైకాపా రాష్ట్ర యువజన విభాగం ప్రదాన కార్యదర్శి మాజీ ధర్మకర్తల మండలి సభ్యుడు బుల్లెట్ జయశ్యాం రాయల్ స్వాగతం పలికారు.ఆలయంలోని స్వామి అమ్మవార్ల దర్శనం చేసుకున్న వారిని శ్యాం దుశ్శాలువలతో సత్కరించరు. దర్శనం తరువాత వారికి వేదపండితులచే ఆశీర్వచనాలు అందించారు.ఈ కార్యక్రమాల్లో దినేష్,సొహైల్, ఇర్ఫాన్ తదితరులు పాల్గొన్నారు.

### ఏర్పేడు గ్రంథాలయానికి మహర్దశ...

## ఏళ్ళ తరువాత అధికారి నియామకం



ఏర్పేడు, మే 13 ప్రభాతవార్త: ఏర్పేడు మండల కేంద్రంలోని గ్రంధాలయానికి ఎన్నో ఏళ్ళుగా అధికారి లేకుండా పరిపాలన సాగిందని తాను బాధ్యతలు చేపట్టిన తరువాత ఇక్కడ అధికారిని నియమించా మని జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మెన్ రెడ్డివారి గురువారెడ్డి అన్నారు. గ్రంథాల యాన్ని బుధవారం ఆయన సందర్శించి, రికార్డులను తనిఖీ చేసి కాంపిటేటివ్ బుక్స్ ఎన్ని అందుబాటు లో ఉన్నాయి అనే విషయాలనుఅ డిగి తెలుసుకున్నారు. కాంపిటేటివ్ ఎగ్జామ్స్‌కి ప్రిపేర్ అయ్యే విద్యార్థులు అన్ని అందుబాటులో ఉన్నాయా అనే విషయాలను ప్రాంతీయ గ్రంథాల అధికారి బిలాల్ ద్వారా ఆరా తీశారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ ఏర్పేడు గ్రంథాలయం కొన్ని సంవత్సరాలుగా అధికారి లేకుండా కొనసాగిందని,ఇటీవల జరిగినటువంటి మండల జనరల్ బాడీ సమావేశంలో కొందరు ప్రజాప్రతినిధులు ఏర్పేడు గ్రంధాలయానికి అధికారిని నియమించాలని కోరడం అదే విధంగా జిల్లాలో గ్రంథాలయ నిర్వహణకు సిబ్బంది కొరత ఉన్న మరి డిప్యూటేషన్ మీద బిలాల్‌ను నియమించామన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన తో పాటు ఏర్పేడు పిఎసిఎస్ అధ్యక్షులు మహేష్ రెడ్డి, మండల పార్టీ నాయకులు సదా శంకర్ నాయుడు, ప్రాంతీయ గ్రంథాలయ అధికారి బిలాల్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర రాజకీయ చరిత్రను తిరగరాసిన రోజు మే 13



శ్రీకాళహస్తి,మే 13 ప్రభాతవార్త: ఆంధ్రప్రదేశ్ రాజకీయ ముఖచిత్రాన్ని 2024 మే 13 మార్చి వేసిందని తెలుగుదేశం నాయకులు వివరించారు. నాడు పోలింగ్‌లో ప్రజలు విప్లవాత్మక తీర్పు ఇచ్చారన్నారు. ఆ చరిత్ర రాసి నేటితో రెండేళ్లు పూర్తయ్యాయని తెలుగుదేశం నాయకులు బుధవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో తెలిపారు. రాష్ట్ర చరిత్రలో ఎన్నడూ లేని విధంగా 81.86 శాతం ఓటింగ్ నమోదైన రోజు. ప్రజలు మార్పు కోసం నిశ్శబ్ద విప్లవాన్ని సృష్టించారని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి ఎం సుబ్బయ్య అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి 175 స్థానాలకు గాను 164 సీట్లు గెలుచుకుని చారిత్రక విజయం అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీసీ విభాగ కార్యనిర్వహ కార్యదర్శి డాక్టర్ యం.ఉమేష్ రావు,తంగేళ్ల పాల్యం పిఎసిఎస్ చైర్మన్. బీమాల.భాస్కర్ ముదిరాజ, తొట్టంబేడు మండల ప్రధాన కార్యదర్శి జి.మణి లు పాల్గొన్నారు.

## సురక్షితమైన ప్రయాణాన్ని అందించడమే లక్ష్యం




శ్రీకాళహస్తి, మే 13 ప్రభాతవార్త: రాబోవు రోజుల్లో వాహన దారులకు, ప్రయాణీకులకు సురక్షితమైన ప్రయాణాన్ని అందించటమే లక్ష్యంగా ప్రభుత్వం నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా, హెచ్ ఎల్ ఎల్ లైఫ్ కేర్ లిమిటెడ్ సంయుక్తంగా మేర్లపాక టోల్ ప్లాజా వద్ద శిక్షణ తరగతులును బుధవారం నిర్వహించారు. లైఫ్ కేర్ లిమిటెడ్ జాతీయ అధికారి తిరునగరి నటరాజ్ మాస్టర్ ట్రైనర్స్ మమత,మంజుల శిక్షణలో భాగంగా మాట్లాడుతూ ఈ శిక్షణ ఉద్యోగుల వృత్తి సామర్థ్యాలను పెంపొందించి ప్రయాణికులకు సురక్షితమైన సౌకర్యవంతమైన ప్రయాణాన్ని అందించడమే లక్ష్యం అని అన్నారు. టోల్ మేనేజర్ ఎన్.నరేష్ మాట్లాడుతూ ఈ రకమైన శిక్షణలు ఉద్యోగులలో ఉత్సాహాన్ని పెంచి మరింత నైపుణ్యవంతంగా తమ బాధ్యతలు నిర్వర్తించేలా దోహదపడతాయన్నారు. ఈ కార్యక్రమంలో మెడికల్ సిబ్బంది, ఆర్‌పివి, క్రేన్ సిబ్బంది పాల్గొని వారియొక్క సంతోషాన్ని వ్యక్తపరచుకున్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

గుడుపల్లె, మే 13 ప్రభాతవార్త : మండలంలోని చిన్నశెట్టిపల్లి వద్ద టువీలర్‌ను లగేజ్ వాహనం ఢీకొన్న సంఘటనలో ఓ వ్యక్తి మృతిచెందాడు. పోలీసులు, స్థానికులు తెలిపిన మేరకు వివరాలిలా.. గోవిందపల్లికి చెందిన నారాయణ (47) టువీలర్‌లో వెళ్తుండగా లగేజ్ వాహనం అతన్ని ఢీకొంది. దీంతో నారాయణ మృతి చెందాడు. మృతదేహాన్ని పంచనామాకు తరలించి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.